

2లో...

# యుద్ధ ప్రాతిపదికన టీ ఫైబర్ నెట్వర్క్ ఏర్పాటు చేయడం పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఏప్రిల్ 6
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారుఅనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు.


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 07, ఏప్రిల్ 2026 | 16 పేజీలు


# గ్రామ పంచాయతీ నిధులు.. గోల్ మాల్




- చివ్వెంల కార్యదర్శి నిర్వాకం.. సభ్యులు లెక్కలు అడిగినా సమాధానం కరువు...
- మండల అధికారుల పాత్రపైనా అనుమానాలు...
- తప్పుడు ఎంబీలతో నిధుల దుర్వినియోగం...
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమైన గ్రామస్తులు

## రూ. 4 లక్షలు పైగా కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి బదిలీ

సూర్యాపేట బ్యూరో, ప్రభాతవార్త : పల్లెల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం అనేక రకాలుగా నిధులు సమాకుర్చుతుంది. ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు పక్కదారి పట్టకుండా చూడాల్సిన పంచాయతీ కార్యదర్శి కంచే చేను మేసిన చందంగా వ్యవహరిస్తూ నిధులు పక్క దారి పట్టిస్తున్న వైనం విస్మయానికి గురి చేస్తుంది. చివ్వెంల మండల కేంద్రానికి చెందిన పంచాయతీ కార్యదర్శి తూతూ మంత్రంగా చిన్న చిన్న పనులకు వేళల్లో ఖర్చు చేసి లక్షల్లో డబ్బులు మాయం చేసినట్లు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. సుమారు రెండేళ్లు గ్రామ సర్పంచ్ లేకపోవడం ఆ కార్యదర్శికి కలిసివచ్చినట్టు తెలుస్తుంది.

2019 జనవరిలో గెలిచిన సర్పంచులు 2024 జనవరి నాటికి ఐదేళ్లు పూర్తయినందున పదవీకాలం ముగిసింది. ఆ తర్వాత ప్రభుత్వం

2వ పేజీలో..

# నొక్కిన సొమ్ము కక్కించే దిశగా.. దూకుడు చర్యలు!

## మహిళా సంఘాల రుణాలపై భారీ మోసం

## రూ.40 లక్షల దోపిడీ బహిర్గతం



యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మహిళా పొదుపు సంఘాల నిధులపై జరిగిన భారీ అక్రమం సంచలనం రేపుతోంది. భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ రిసోర్స్ పర్సన్లు (ఆర్పీలు) సభ్యుల నమ్మకాన్ని ద్రోహం చేస్తూ దాదాపు రూ.40 లక్షల నిధులను

- అధికారుల అండతో సాగిన అక్రమాలకు చెక్
- ముగ్గురు ఆర్పీలకు రిమాండ్‌మరింత లోతుగా కొనసాగుతున్న విచారణ
- బ్యాంకు అధికారుల, మెప్మా సిబ్బంది పాత్ర పై అనుమానిస్తున్న అధికారులు

2వ పేజీలో..

# ఉపాధి కల్పించే కోర్సులు

- డిగ్రీ కళాశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలు
- అనుమతించిన ఉన్నత విద్యా మండలి
- విద్యార్థులకు కలగనున్న ప్రయోజనం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)
సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ డిగ్రీ స్థాయిలో రెగ్యులర్ కోర్సులకు ప్రాధాన్యత తగ్గుతుంది. సాంకేతిక కోర్సులతో పాటు ఉపాధి కల్పించే కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు, యువత ఆసక్తి చూపుతుంది. డిగ్రీ స్థాయి లో బిఏ, బీఎస్సీ, బీకాం తదితర కోర్సుల పట్ల విద్యార్థులు అంతగా ఆసక్తి చూపటం లేదు. దీంతో కోర్సుల్లో చేరే వారి సంఖ్య తగ్గుతుంది. ఈ నేపథ్యంలో పలు డిగ్రీ కళాశాలలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూత పడ్డాయి. విద్యార్థుల ఇష్టానికి అనుగుణంగా ఉపాధి కల్పించే కోర్సులను డిగ్రీ కాలేజీల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రవేశపెట్టినందుకు ఉన్నత విద్యా మండలి నిర్ణయించింది. ఈ మేరకు ఉన్నత విద్య మండలి అధికారులు అనుమతించారు. ఈ క్రమంలో వచ్చే విద్యా సంవత్సరం నుండి

2లో.

# పెద్దకాపర్తి చెరువులో డెవిల్ ఫిష్‌లు

- మత్స్యకారుల జీవనోపాధికి ముప్పు
- 89 కుటుంబాల జీవనోపాధిపై ప్రభావం తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి

చిట్యాల రూరల్, ఏప్రిల్ 06, ప్రభాతవార్త:
చెరువులు, వాగులు, కుంటల్లో రవ్వ, బొచ్చలు, బురదమట్టలు, కొర్రమీను



2వ పేజీలో..

# గ్రామ పంచాయతీ నిధులు గోల్ మాల్

## మొదటి పేజీ తరువాయి..

మండలాలకు, గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించి, 2025 డిసెంబర్ వరకు కూడా ప్రత్యేక అధికారులతోనే పాలన కొనసాగించిన విషయం తెలిసిందే. 2024 సంవత్సరంలోనే గ్రామ కార్యదర్శిగా విధుల్లో చేరిన ఈ అధికారి, ఏనాడు కూడా గ్రామంలో తిరిగి సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**15వ ఆర్థిక సంఘం నిధులు పక్కదారి**

15వ ఆర్థిక సంఘం నిధులను కేంద్ర ప్రభుత్వం నేరుగా గ్రామ పంచాయతీలకు విడుదల చేసింది. ఈ నిధుల నుండి సుమారు రూ.4 లక్షలకు పైగా తన కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేశారు. గ్రామాభివృద్ధి కోసం కేటాయించిన నిధులను దుర్వినియోగం చేయడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది వేసవి కాలంలో గ్రామంలో నీళ్లు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో కార్యదర్శికి గ్రామంలోని చేతిపంపులు రిపేర్ చేయించాలని ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోకపోవడంతో జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని ఫిర్యాదు రాసి కలెక్టర్ కి ఇవ్వడానికి వెళ్తుండగా గ్రామానికి చెందిన కొంతమంది నాయకులతో పైరవీ చేయించి అడ్డుకున్నాడు. గ్రామపంచాయతీకి వచ్చిన నిధుల లెక్కలను,రికార్డులను ఇటీవల జరిగిన గ్రామ సభలో అడిగినప్పటికీ, కార్యదర్శి స్పందించకుండా నిరక్ష ్ల్యం వహించారని గ్రామస్తులు వాపోతున్నారు. సదరు కార్యదర్శి తనకు సమయం ఉన్నప్పుడు మాత్రమే కార్యాలయానికి ఇలా వచ్చి, అలా వెళ్తున్నాడు అని, మిగిలిన సమయం తన సొంత పనులు చక్కబెట్టుకునే పనిలో నిమగ్నం అవుతున్నాడని స్థానికులు బహిరంగంగానే చెబుతున్నారు. గ్రామపంచాయతీకి వచ్చిన నిధులను ఈ పంచాయతీ కార్యదర్శి పక్కదారి పట్టించడానికి సహకరించిన మండల అధికారులు పాత్ర పై, పర్సంటేజ్ కోసం ఏంబి లు చేసిన వేరొక శాఖా అధికారులు లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలుస్తుంది.ఈ విషయంపై మండల పంచాయతీ అధికారిని వివరణ కోరగా.. గ్రామాలలో పనులు చేస్తే సంస్థ పేరు మీద డబ్బులు చెల్లించాలి కానీ, కార్యదర్శులు వారి కుటుంబ సభ్యుల అకౌంట్లోకి డబ్బులు బదిలీ చేసుకోకూడదని తెలిపారు. మండలంలో చాలామంది కార్యదర్శులు వాళ్ళ కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి డబ్బులు మళ్లించిన విషయం తమ దృష్టిలో ఉందన్నారు. అవి కూడా ఎంబి లు ఉంటేనే డబ్బులు బదిలీ చేస్తున్నామని తెలిపారు.

# నొక్కేసిన సొమ్ము.. కక్కించే దిశగా దూకుడు చర్యలు!

## మొదటి పేజీ తరువాయి..

దుర్వినియోగం చేసిన ఘటన అధికారిక విచారణలో బయటపడింది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న ఉడుగుల దివ్య, కొండరి సిరియాల, చొప్పరి బిందులను పట్టణ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ముగ్గురినీ భువనగిరి అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా, న్యాయమూర్తి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. అనంతరం వారిని చంచల్గూడ జైలుకు తరలించారు. మహిళా సంఘాల సభ్యులకు తెలియకుండా రుణాలను మంజూరు చేయించుకుని, వాటిని వ్యక్తిగత ప్రయోజనాలకు మళ్లించినట్లు పోలీసులు నిర్ధారించారు.ఈ వ్యవహారం మార్చి 23న వచ్చిన ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చింది. మొదటగా 3వ వార్డు ఆర్పీ ఉడుగుల దివ్యపై ఫోర్జరీ, మోసం తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. విచారణలో ఆమెతో పాటు 7వ వార్డు ఆర్పీ సిరియాల, 18వ వార్డు ఆర్పీ బిందు కూడా ఇదే తరహా అక్రమాలకు పాల్పడినట్లు తేలడంతో వారిని కూడా నిందితులుగా చేర్చారు.పోలీసుల విచారణలో 2022 నుంచి 2026 వరకు పలు దఫాలుగా వివిధ మహిళా సంఘాల పేర్లతో రుణాలు తీసుకుని, దాదాపు రూ.40 లక్షల నిధులను స్వాహా చేసినట్లు బయటపడింది. సంఘ సభ్యుల అనుమతి లేకుండా డాక్యుమెంట్లు సృష్టించి రుణాలు పొందడం, రికార్డుల్లో తప్పుడు వివరాలు నమోదు చేయడం ద్వారా ఈ మోసాన్ని కొనసాగించినట్లు గుర్తించారు. రుణాల భారం తమపై పడడంతో అనుమానం వ్యక్తం చేసిన సభ్యులు చివరకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటపడింది.ఈ అక్రమాల్లో బ్యాంకు అధికారులు, మున్సిపల్ మెప్మా సిబ్బంది సహకారం కూడా ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. రుణాల మంజూరు సమయంలో సరైన పరిశీలన లేకపోవడం, పలు దఫాలుగా భారీ మొత్తాలు విడుదల అయినప్పటికీ గుర్తించకపోవడం వంటి అంశాలు అధికారుల పాత్రపై అనుమానాలకు తావిస్తున్నాయి. ఈ విషయాలను పోలీసులు రిమాండ్ రిపోర్టులో కూడా ప్రస్తావించినట్లు సమాచారం.ముగ్గురు నిందితుల నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు పోలీసులు కస్టడీ పిటిషన్ దాఖలు చేశారు. కస్టడీ లభిస్తే అక్రమాల పూర్తి స్థాయి, ఇతరుల ప్రమేయం, డబ్బు మళ్లింపు మార్గాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది. ఇదిలా ఉండగా, నొక్కేసిన నిధులను తిరిగి వసూలు చేసే దిశగా కూడా చర్యలు ప్రారంభించినట్లు సమాచారం.ఈ ఘటనతో భువనగిరి పట్టణంలోని మహిళా సంఘాల్లో ఆందోళన నెలకొంది. తమ పేర్లతో తీసుకున్న రుణాల భారం తమపై పడుతుం దేమోనని సభ్యులు భయాందోళనకు గురవుతు న్నారు. యాదాద్రి జిల్లాలో వివిధ మండలాల పరిధిలో మహిళా సంఘాల సభ్యులకు తెలియ కుండానే నిధులను భోంచేసిన సంఘటన సైతం లేకపోలేదు . సంబంధిత అధికారులు చేపట్టిన సోషల్ ఆడిట్ బృందం తనిఖీల్లో సుమారు 50 లక్షల రూపాయలు అక్రమాలు జరిగినట్లు గుర్తించారు . ఇదిలా ఉండగా మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించక క్రమంలో కొంతమంది లబ్ధిదారులు డబ్బులు ఇస్తే సంబంధిత ఖాతాల్లో జమ చేయకుండానే నొక్కేసి బ్యాంకుల పేరు మీద బోగస్ ముద్రలను తయారు చేయించి నకిలీ కౌంటర్ రసీదులను సృష్టించిన సంఘటన సైతం ఇటీవల జిల్లాలో చర్చ అంశంగా మారింది .మరోవైపు, ఇదే తరహా అక్రమాలు మరెక్కడైనా జరిగాయా అనే కోణంలో కూడా అధికారులు విచారణను విస్తరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఉపాధి కల్పించే కోర్సులు

## మొదటి పేజీ తరువాయి..

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ, ప్రైవేట్ కాలేజీల్లో ఉపాధి కల్పించే కోర్సులు ప్రవేశపెట్టినందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే వృత్తి విద్యా కోర్సులు కూడా నిర్వహిస్తున్నారు. దీంతో విద్యార్థుల సంఖ్య ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో పెరిగింది. వచ్చే విద్యా సంవత్సరం కొత్త కోర్సులు ప్రవేశ పెట్టేందుకు గాను ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ కళాశాలల యాజమాన్యాలు ఈనెల 10 లోపు దరఖాస్తులు చేసుకోవాలని ఉన్నత విద్యా మండలి ఆదేశించింది. నూతన కోర్సులతో డిగ్రీ, బి బి ఏ, పీజీ చదివిన విద్యార్థులకు వెంటనే ఉపాధి అవకాశాలు లభించేలా చేయాలన్నదే ఉన్నత విద్యా మండలి ప్రధాన లక్ష ్యం. విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించేలా నూతన ఉపాధి కోర్సులను ప్రవేశపెడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 11 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు 20 ప్రైవేటు డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. వీటిల్లో వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరం కొత్త కోర్సులను ప్రవేశపెడితే ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు ఫలితం కలుగుతుంది. కొత్త కోర్సుల్లో చేరి సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంటుంది. బిఏ లో డిఫెన్స్, సెక్యూరిటీ స్టడీస్, ల్యాండ్ అగ్రికల్చర్ గ్రామీణ అభివృద్ధి, సైబర్ సెక్యూరిటీ, సైబర్ గవర్నెన్స్ కోర్సులకు దరఖాస్తులు చేసుకోవచ్చు. కొత్త కోర్సులు ప్రవేశపెట్టాలనుకునే కళాశాల యాజమాన్యాలు ఈనెల 10 లోపు దరఖాస్తులు చేసుకోవాలి. బీకాంలో ఫైనాన్స్ టెక్నాలజీ, ఇంటర్నేషనల్ బ్యాంకింగ్, ఫైనాన్స్ అకౌంట్స్, ఈ కామర్స్, ఎం కామర్స్, డిజిటల్ మార్కెటింగ్ కోర్సులు. బీఎస్సీలో డాటా సైన్స్, కృత్రిమ మేధ మిషన్ లెర్నింగ్, వాతావరణ సైన్స్, పర్యావరణ విద్య, మెడికల్ మైక్రో బయాలజీ, డిజిటల్ ఫ్లోరానిక్స్, సైబర్ సెక్యూరిటీ కోర్సులు. బి బి ఏ లో ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ హెల్త్ మేనేజ్మెంట్, ఎయిర్పోర్ట్, ఎయిర్ లైన్స్, ఎయిర్ స్పేస్, ఎయిర్ ట్రాఫిక్ మేనేజ్మెంట్, సముద్ర యానం టెక్నాలజీ, వాణిజ్య మేనేజ్మెంట్, ఫుడ్ టెక్నాలజీ, ఫుడ్ సెక్యూరిటీ మేనేజ్మెంట్, ట్రావెల్, టూరిజం హాస్పిటాలిటీ మేనేజ్మెంట్, స్పేస్ టెక్నాలజీ, స్పేస్ కామర్స్, స్పేస్ మేనేజ్మెంట్ కోర్సులు ఉన్నాయి. పోస్ట్ గ్రాడ్యుయేషన్ స్థాయిలో ఎంఏ లో అడ్వాన్స్ డిఫెన్స్, సెక్యూరిటీ స్టడీస్, ల్యాండ్ గవర్నెన్స్ అగ్రికల్చర్ గ్రామీణ అభివృద్ధి, అడ్వాన్సుడ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, హెల్త్ మేనేజ్మెంట్, సముద్ర యానం టెక్నాలజీ, సముద్ర యానం నిర్వహణ, ట్రావెల్ టూరిజం హాస్పిటాలిటీ మేనేజ్మెంట్, అడ్వాన్స్ ఎయిర్పోర్ట్, ఎయిర్ లైన్స్, ఎయిర్ స్పేస్, ఎయిర్ ట్రాఫిక్ మేనేజ్మెంట్, స్పేస్ టెక్నాలజీ, స్పేస్ కామర్స్, స్పేస్ గవర్నెన్స్, సైబర్ సెక్యూరిటీ అండ్ సైబర్ గవర్నెన్స్ కోర్సులు ఉన్నాయి. ఎం కామ్ లో ఫైనాన్స్ టెక్నాలజీ కోర్సు ఉంది. ఎమ్మెస్సీలో వాతావరణం సైన్స్, పర్యావరణ విద్య, మెడికల్ మైక్రో బయాలజీ కోర్సులు ఉన్నాయి. ఈ కోర్సులను ప్రవేశపెట్టినందుకు డిగ్రీ కళాశాలల వారు దరఖాస్తులు చేసుకొని అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కోర్సులు పూర్తి చేయగానే విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కలగనున్నందున చేరేందుకు ఆసక్తి చూపుతారు. చదువు పూర్తి కాగానే ఏదో ఒక ఉద్యోగం చేయాలని తపన ప్రతి ఒక్కరిలో ఉంటుంది. ఈ క్రమంలోనే ఉపాధి కల్పించే కోర్సులు ప్రయోజనం కల్పించాలని విద్యార్థులు చేరేందుకు ఆసక్తి చూపుతారు. డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు కూడా విద్యార్థులకు కోర్సుల పట్ల అవగాహన కల్పించి చైతన్యపరచాల్సి ఉంటుంది. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థుల వివరాలను సేకరించి వారిని కలిసి తల్లిదండ్రులతో మాట్లాడి ఉపాధి కోర్సుల్లో చేరేలా చూడాల్సిన బాధ్యత డిగ్రీ కళాశాలల యాజమాన్యాలపై ఉంటుంది. అప్పుడు మాత్రమే కోర్సుల్లో ఆశించిన స్థాయిలో విద్యార్థులు చేరే అవకాశం ఉంటుంది. ఉపాధి కోర్సుల్లో చేరితే వచ్చే ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల గురించి విద్యార్థులకు తెలియజేయాలి. వారికి నమ్మకం ఏర్పడితే తప్పనిసరిగా ఉపాధి కోర్సుల్లో చేరుతారు. ఎక్కువ శాతం విద్యార్థుల చూపు టెక్నికల్ కోర్సుల పట్ల ఉన్న నేపథ్యంలో డిగ్రీ స్థాయిలో ప్రవేశపెట్టే ఉపాధి కోర్సులు విద్యార్థులకు ఎంతో ప్రయోజనాన్ని కల్పిస్తాయి అనడంలో సందేహం లేదు.

# పెద్దకాపర్తి చెరువులో డెవిల్ ఫిష్‌లు..

## మొదటి పేజీ తరువాయి..

మొదలైన చేపలు దొరకడం సహజమే కానీ చేప పిల్లలను ఎదగనివ్వకుండా తినేసే డెవిల్ ఫిష్ (విదేశీ సక్కర్ చేప) లు భారీగా వలకు చిక్కిన ఘటన నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ పరిధిలోని జాతీయ రహదారి65 పక్కన గల పెద్ద చెరువులో సోమవారం చోటుచేసుకుంది. గ్రామ పరిధిలోని పెద్ద చెరువులో మత్స్యకారులు చేపల వేటలో భాగంగా సోమవారం ఉదయం వలలను వేయగా సుమారు 5 టన్నుల డెవిల్ ఫిష్‌లు చిక్కాయి. వలలకు చేపలు కుప్పలు కుప్పలుగా చిక్కడంతో ఆనందం వ్యక్తం చేసిన మత్స్యకారులు, వాటిని ఒడ్డుకు చేర్చి చూడగా డెవిల్ ఫిష్‌లు కావడంతో ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. ఇటీవల ప్రభుత్వం వదిలిన చేప పిల్లలు కూడా పెరగక ముందే ఈ డెవిల్ ఫిష్‌లు తినేస్తుండడంతో చేపల ఉత్పత్తి తగ్గిపోయిందని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిలాయిపల్లి కాల్వ ద్వారా ఈ చేపలు చెరువులోకి చేరినట్లు వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం చేప పిల్లలను వదిలినా, గత రెండేళ్లుగా ఈ చెరువులో డెవిల్ ఫిష్‌లు పెరిగిపోవడంతో ఇతర చేపలు పెరగక ముందే నశిస్తున్నాయని తెలిపారు. దీంతో చేపలు రావాల్సిన పరిమాణంలోకి రాక తీవ్ర నష్టం జరుగుతోందని వాపోతున్నారు. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా పరిస్థితి మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాల్వ ద్వారా నీరు చేరి చెరువులో నిరంతరం ఉండటం వల్ల తమ పరిస్థితులు మెరుగుపడతాయని భావించి చేపల పెంపకానికి లక్షల్లో ఖర్చు చేశామన్నారు. కానీ డెవిల్ ఫిష్‌ల రూపంలో తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు. ఈ వృత్తిపైనే ఆధారపడి సుమారు 89 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చెరువులోని డెవిల్ ఫిష్‌లను పూర్తిస్థాయిలో తొలగించి మత్స్యకారులను ఆదుకోవాలని నూతి సతీష్, నూతి కిష్టయ్య, మొర రామరాజు, చిలుముల లింగస్వామి, యాదయ్య, నూతి గణేష్, శంకర్, మల్లయ్య తదితరులు విజ్ఞప్తి చేశారు. దెయ్యం చేపలు - లక్షణాలు, ప్రమాదాలు.. 1. గట్టి కవచంలాంటి శరీరం, సూదుల్లాంటి ముల్లు ఉండటం వల్ల పట్టుకోవడం కష్టం, వేగంగా పెరిగి, పెద్ద సంఖ్యలో విస్తరిస్తాయి. 2. ఇతర చేపల గుడ్లు, పిల్లలను తినేసి వాటి పెరుగుదలను అడ్డుకుంటాయి 3. చెరువులోని ఆహారాన్ని పూర్తిగా వినియోగించి స్థానిక చేపలకు ఆహారం లేకుండా చేస్తాయి. 4. మట్టిలో గుంతలు త్రవ్వడం వల్ల చెరువు గట్టులు బలహీనపడే ప్రమాదం 5. అధికంగా పెరిగితే నీటిలో ఆక్సిజన్ స్థాయి తగ్గి ఇతర చేపలు చనిపోతాయి. 6. ఆర్థికంగా మత్స్యకారులకు భారీ నష్టం కలిగిస్తాయి. దెయ్యం చేపలు - నివారణ చర్యలు.. 1. కాల్వలు, నీటి ప్రవాహ మార్గాల వద్ద సన్నని మెష్/జాలి ఏర్పాటు చేసి చెరువులోకి బయటి చేపలు రాకుండా చేయాలి. 2. చెరువును కాలానుగుణంగా ఎండబెట్టి శుభ్రపరచడం. 3. నిపుణుల సూచనల మేరకు కలుపు చేపల నియంత్రణ మందులు వినియోగించడం. 4. చేప పిల్లలను వదిలే ముందు చెరువు పరిస్థితులను పరిశీలించడం. 5. డెవిల్ ఫిష్‌లను గుర్తించిన వెంటనే సమూహంగా వేట నిర్వహించి తొలగించడం. 6. మత్స్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించడం. 7. స్థానిక మత్స్యకారులకు అవగాహన కల్పించడం.

# యుద్ధ ప్రాతిపదికన టీ ఫైబర్ నెట్వర్క్ ఏర్పాటు చేయడం పూర్తి చేయాలి

## మొదటి పేజీ తరువాయి..

రబీ ధాన్యం సేకరణ ప్రారంభమైనందున మండల ప్రత్యేక అధికారులు వారి మండలాల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలలో యుద్ధ ప్రాతిపదికన టి ఫైబర్ నెట్ వర్క్ ఏర్పాటు చేయడం పూర్తిచేయాలని అన్నారు. ఈ నెల 10న ఆయా శాఖలలో ఇంజనీరింగ్ అధికారుల ద్వారా చేపట్టిన పనులపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని ,అందువల్ల సంబంధిత శాఖల అధికారులు వారి పనులకు సంబంధించిన పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలన్నారు. ఈనెల 14న నిర్వహించే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అవగాహన కల్పించేందుకుగాను విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని, అలాగే వివిధ పథకాల కింద లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు ,ఉపాధి హామీ పథకాలపై ఈ వారంలో సోషల్ ఆడిట్ నిర్వహించాలని జెడ్పి సిఈ ఓ ప్రేమ్ కరణ్ రెడ్డిని ఆదేశించారు.

వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థులకు యూనిఫార్మ్స్ రానున్నందున మహిళా సంఘాలు, సెట్విన్ వంటి సంస్థల ద్వారా యూనిఫార్మ్స్ కుట్టించేందుకు సంసిద్ధంగా కావాలని మెప్మా పిడిని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు సంబంధించిన కేసుల నివేదికలను తక్షణమే సమర్పించాలి. రబీ ధాన్యం కొనుగోలు ప్రారంభమైనందున నిర్దేశించిన కొనుగోలు కేంద్రాలకు అవసరమైన సామాగ్రి ముందే పంపిణీ చేయాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. అన్ని కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని,"ఓ ఆర్ ఎస్" పాకెట్లు ఉంచాలని, ధాన్యం కొనుగోలు సాఫీగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.కాగా ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 61 ,ఇతర శాఖలకు 52 మొత్తం 113 ఫిర్యాదులు వచ్చాయి. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, డీఎఫ్ఓ రాజశేఖర్, దేవరకొండ , చండూర్ ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం

## ఉపసర్పంచ్ శేఖర్ రెడ్డి,

## బీజేవైఎం మండలాధ్యక్షుడు సాయికిరణ్ చారి

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 06, ప్రభాతవార్త :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఉపసర్పంచ్ కొసనం శేఖర్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు చెన్నోజు సాయికిరణ్ చారి అన్నారు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 47వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామంలో బీజేపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ దిమ్మెల వద్ద జెండాను ఎగురవేసి నినాదాలు చేశారు. అనంతరం పార్టీ శ్రేణులకు, ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసంఘ్ నుంచి 1980 ఏప్రిల్ 6న బీజేపీ ఆవిర్భవించిందని తెలిపారు. నాడు ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన పార్టీ నేడు వరుసగా కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదగడం కార్యకర్తల కృషి ఫలితమని అన్నారు. దేశాభివృద్ధే లక్ష్యంగా



బీజేపీ ముందుకు సాగుతోందని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేడు పార్టీ ఈ స్థాయిలో ఉందంటే ఆనాటి మహనీయుల కృషి, అని 46 ఏళ్లుగా అంచెలంచెలుగా ఎదుగుతూ దేశంలో ఓ చోటును కల్పించు కుందన్నారు. పార్టీ ప్రతిష్టకు కృషి చేసిన నాయకులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు దేవనబోయిన మహేష్, బల్గూరి వెంకటేష్, నాయకులు బల్గూరి వెంకటేష్ గౌడ్, బల్గూరి చిన్న వెంకట్, బుంగ రాజేందర్, ఆవుల లింగస్వామి, వెలిమినేటి మహేందర్ రెడ్డి, కొత్త నాగరాజు, ఆవుల స్వామిగిరి, గోపగోని మహేష్ గౌడ్, ఆవుల మహేష్, ఈర్ల సురేందర్, ఆవుల నర్సింహా, చింతకాయల సాయికుమార్, బుంగ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ, దేవాలయ భూములను పరిరక్షించాలని కలెక్టర్‌కు వినతి

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 06, ప్రభాతవార్త :**

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 201లోని శ్రీతిరుమలనాథ స్వామి దేవాలయ భూమి, ప్రభుత్వానికి చెందిన భూమిలలో ప్రైవేట్ వెంచర్ కోసం రహదారి వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు మర్రి హరీష్ రెడ్డి సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. దేవాలయ, ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ సుమారు 40 ఫీట్ల రహదారి వేస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈవిషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత విషయంపై తక్షణమే ఆర్డీఓ, జాయింట్ కలెక్టర్ ప్రత్యేకంగా



స్థలాన్ని పరిశీలించి విచారించి, పూర్తి స్థాయి నివేదిక అందజేయాలని ఆదేశించారని తెలిపారు. అలాగే సంబంధిత ప్రైవేట్ వెంచర్‌కు సంబంధించిన డీటీసీపీ అనుమతులపై పునఃసమీక్ష జరిపి నివేదిక సమర్పించాలని డీటీసీపీ అధికారులను ఆదేశించారని పేర్కొన్నారు.

# డిండి లో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**డిండి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త,** డిండి మండల కేంద్రంలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో అంగడి బజార్ చౌరస్తా వద్ద బీజేపీ జెండా ను బీజేపీ డిండి మండల అధ్యక్షులు సింకర్ సైదా ఆవిష్క రణ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఏర్పడి నేటికీ 46 వసంతాలు పూర్తిచేసు కుని 47 వసంతంలోకి అడిగేడు తున్న శుభ సందర్భంగా కార్యకర్తలకు నాయకులకు అందరికీ కూడా పేరుపేరునా శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ఏర్పడడానికి అంత్యోదయ అనే ఒక మూల సిద్ధాంతంతో 1980 వ సంవత్సరంలో ఏర్పడి నేడు దేశమంతా కూడా చిట్టచివరి వ్యక్తికి ప్రభుత్వ ఫలాలు అందాలనే ఒక ముఖ్య ఉద్దేశంతో భారతీయ జనతా పార్టీ ఏర్పడిందని, దానికి అనుగుణం గా మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్న గొప్ప ప్రజాస్వామ్య దేశం భారతదేశం... ఈ గొప్ప దేశం లో భారతీయ జనతా పార్టీ తన వంతు పాత్రగా పేద ప్రజలకు ఎల్లప్పుడూ సేవ చేయాలని సంకల్పంతో నరేంద్ర మోడీ నాయకత్వంలో ముందుకు సాగుతూ ఉంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ ఏ.టీ.కృష్ణ, మాజీ ఎంపీటీసీ ఏ టీ రాధిక, కందుకూరు సర్పంచ్ బర్పటి కొండల్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వావిళ్ల అంజి యాదవ్, ఎలకుర్తి రమేష్ నల్లగంతుల వెంకటయ్య.పున్న దినేష్.గుజ్జరి గణేష్, కుంభం రామకృష్ణ, పట్టణ బీజేపీ అధ్యక్షులు సాయి గౌడ్ స్థానిక వార్డ్ మెంబర్ మాదమోని అమృత్, గంగిడి రవీందర్ రెడ్డి, రాఘవ. దండేట్కార్ శ్రీను, తవిటి సందీప్, వావిళ్ల రేణయ్య, ఏషామోని రమేష్, కటికర్ల అంజి, ఎదురు భాస్కర్, జింకా, వావిల్ల శ్రీశైలం, సైదా అజ్జు, కూరాకుల రేణయ్య, చింటూతదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సాందీపని పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**కట్టంగూర్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త,** మండలకేంద్రంలోని సాందీపని ఇంగ్లీష్ మీడియం పాఠశాల వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, లైన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ కోశాధికారి లయన్ పోగుల రాములు మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దుతుందన్నారు. కేవలం పాఠ్యపుస్తకాల జ్ఞానం మాత్రమే కాకుండా మంచి నడవడి. విలువతో కూడిన విద్య, నైపుణ్యం, క్రమశిక్షణను అందిస్తుందన్నారు. విద్యార్థులు డ్యాన్సులు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గట్టిగొర్ల యాదగరి, నిమ్మనగోటి.వెంకటప్రసాద్, అంతటి రేణుక, నరిగె మంగ, కానుగు ఆకాంక్ష, ఎన్.పావని, విజయలక్ష్మి, శ్రీలేఖ్య, శ్రీలేఖ, పద్మ, శిరీష ఉన్నారు.




# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 06**

మండలంలోని అక్కనపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ బూత్ అధ్యక్షుడు మిడిదొడ్డి లింగస్వామి, మర్రి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమం ఉత్సాహంగా సాగగా, చివరగా నాయకులు జై శ్రీరామ్ నినాదాలతో సభను ముగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నార్కట్‌పల్లి మండల జనరల్ సెక్రటరీ అక్కనపల్లి సత్యనారాయణ, మండల సెక్రటరీ బెక్కంటి గణేష్ హాజరయ్యారు. సీనియర్ నాయకులు కావటి సత్తయ్య, బాకీ పరమేష్, మిడిదొడ్డి శివశంకర్, సూర శ్రీనివాస్ పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## గర్భిణీకి కరెంట్ షాక్ - తీవ్ర అస్వస్థత

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 06 (ప్రభాతవార్త):**



జాజిరెడ్డిగూడెం మండలం సూర్య నాయక్ తండ గ్రామానికి చెందిన ఐదు నెలల గర్భిణీ బి. నాగు నాయక్ భార్య నికిత సోమవారం ఇంటి వద్ద ఉన్న మోటార్ స్విచ్ ఆన్ చేయబోయే సమయంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురై తీవ్ర అస్వస్థతకు గురైంది. కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా, సిబ్బంది తక్షణమే స్పందించి ఘటన స్థలానికి చేరుకున్నారు.మార్గ మధ్యలో తిమ్మాపూరం గ్రామం వద్ద అంబులెన్స్‌లోనే గర్భిణీకి ఆక్సిజన్, ఐవీ ఫ్లూయిడ్స్ అందిస్తూ ప్రథమ చికిత్స అందించి, అనంతరం సూర్యాపేట సమీప ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. 108 సిబ్బంది సమయానికి స్పందించి సేవలు అందించడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## డివైడర్ నీ ఢీ కొట్టి వ్యక్తి మృతి.

**సూర్యాపేట, ఏప్రిల్ 06, ప్రభాతవార్త:**



డివైడర్ ను ఢి కొట్టి వ్యక్తి మృతి చెందిన సంఘటన పట్టణంలో, చోటు చేసుకుంది. స్థానికులు , పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, సోమవారం సుమారు రాత్రి 01:00 గంటల సమయమున పట్టణములోని డి మార్ట్ వద్ద విడెం వినయ్ కుమార్ తండ్రి ఉపేందర్ , వయసు: 32 సం,,రాలు ,నివాసం చర్చి కాంపౌండ్ , అను అతను ఇందిరమ్మ కాలనీ లో గల వాళ్ళు నిర్మిస్తున్న ఇంటి వద్ద నుండి తిరిగి చర్చి కాంపౌండ్ లోని ఇంటికి వెళ్తున్న సమయం లో పట్టణములోని డి మార్ట్ వద్దకు చేరుకోగానే ఎదురుగా వచ్చిన కుక్కను తప్పించబోయి బైక్ అదుపుతప్పి ,డివైడర్ ను ఢీ కోటగా తలకి బలమైన రక్త గాయమై చనిపోయినాడు. అని తెలిపారు.అతని తండ్రి ఉపేందర్ ఇచ్చిన, ఫిర్యాదు మేరకు ఎస్సై వి.వెంకన్న కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు, తెలిపారు.

## చెర్వుగట్టు దేవస్థానంలో కూల్ డ్రింక్స్ షాప్ సీజ్

### - నకిలీ వాటర్ బాటిల్స్ గుర్తింపు

### టెండర్దారులు నిబంధనలను తప్పక పాటించాలి



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 06** టెండర్దారులు ఆలయ నియమ నిబంధనలు పాటించని వారిపై తప్పక చర్యలు తీసు కుంటామని దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ మోహన్ బాబు అన్నారు. ప్రసిద్ధ శైవ క్షేత్రం నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో గుట్టపై ఉన్న కూల్ డ్రింక్స్ షాప్‌ను ఆలయ ఈఓ మోహన్ బాబు సీజ్ చేశారు.భక్తుల ఫిర్యాదుల మేరకు నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు వాటర్ బాటిల్స్, కూల్ డ్రింక్స్ విక్రయిస్తున్నట్లు తెలిసి ఆలయ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో బ్రాండెడ్ పేర్లతో భారీగా నకిలీ వాటర్ బాటిల్స్ ఉన్నట్లు గుర్తించారు.ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియజేసిన ఈఓ మోహన్ బాబు, టెండర్ నిబంధనలను ఉల్లంఘించి అధిక ధరలకు విక్రయాలు జరిపిన టెండర్ దారుపై చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ప్రతి టెండర్ దారులు కూడా ఆలయ నియమ నిబంధనలకు అనుగుణంగా తమ వ్యాపారాలను కొనసాగించాలని,భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగించినా తప్పక చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

# ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

**కోదాడ, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :**

స్వర్ణ భారతి ట్రస్ట్ పేదలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి లు అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు రాయపూడి వెంకటనారాయణ తల్లిదండ్రులు రాయపూడి నాగేశ్వరరావు, ఉదయలక్ష్మి, కూతురు హిమబిందు ల జ్ఞాపకార్థం యశోద హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. మారుతున్న జీవనశైలి వల్ల వస్తున్న అనారోగ్య సమస్యల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు



చేయడం వల్ల నిరుపేదలకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. ఈ శిబిరంలో దాదాపు 400 మందికి షుగర్, బీపీ, ఈసీజీ, 2డీ ఎకో మరియు థైరాయిడ్ పరీక్షలు, కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు, కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను ట్రస్ట్ సభ్యులు శాలువా, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ నీలా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చారుగండ్ల ప్రవీణ రాజశేఖర్, స్థానిక కౌన్సిలర్ మాలోత్ చైతన్య నాయక్, 8వ వార్డు కౌన్సిలర్ రామిశెట్టి ఉదయశ్రీ, హరిప్రసాద్, సైదా నాయక్, సభ్యులు కాలంగి వెంకటేశ్వర్లు, గరినే శ్రీనివాసరావు , జగనీ ప్రసాద్, వెంపటి ప్రసాద్, బండారు శ్రీనివాసరావు, సాయి, హెచ్ఎం నిగిడాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెనుయేలు సంస్థ సామాజిక కార్యక్రమాలు అభినందనీయం

**కోదాడ, ఏప్రిల్ 6, ప్రభాతవార్త**

: నియోజకవర్గంలోనే అతి పెద్ద క్రైస్తవ సంస్థ పెనుయేలు వర్షిప్ సెంటర్స్ ఆర్గనైజేషన్ వారు చేస్తున్న సామాజిక కార్యక్రమాలు అభినందనీయమని మున్సిపల్ ఛైర్ పర్సన్ యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. స్థానిక పురమ రంగారావు ఫంక్షన్ హాల్ లో ఈస్టర్ పండుగ సందర్భంగా ఆదివారం రాత్రి నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కౌన్సిలర్లకు ఆత్మీయ సన్మాన సభలో పాల్గొని మాట్లాడారు. ఈస్టర్ పండుగను పురస్కరించుకొని పెనుయేలు సంస్థ వారు నిర్వహించిన ఆత్మీయ సన్మాన సభలో ఇటీవల నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్, మునిసిపల్ కౌన్సిలర్ లను పెనుయేలు సంస్థ



ప్రధాన కార్యదర్శి ఎం. రాజేష్ దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అందరికీ ఈస్టర్ పండుగ యొక్క విశిష్టతను తెలియజేశారు. ఈస్టర్ పండుగ యొక్క గొప్పతనాన్ని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెనుయేలు సంస్థ వ్యవస్థాపకులు ఆర్చి బిషప్ జె. సుదర్శనం, అధ్యక్షులు బిషప్ జె జె సామ్యూల్ సన్, కోదాడ పట్టణానికి చెందిన బిషప్ డా కె జోసెఫ్, బిషప్ సీ.హెచ్. లూకా కుమార్, బిషప్ జి.ఆర్. అబ్రహాం, ఎం. రాముజెకర్యా, జె. దానియేలు, పెనుయేలు సంస్థలోని పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**కోదాడ, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :**

భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోదాడ మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామంలో మండల అధ్యక్షులు గాదరి పుల్లారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు బోలిశెట్టి కృష్ణయ్యలు హాజరై జండా ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకొని పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పాలనలోనే దేశాభివృద్ధి



సాధ్యమవుతుందన్నారు. మోడీ పాలనలో భారతదేశం ప్రపంచంతో పోటీపడి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని, దేశానికి బిజెపి పార్టీ శ్రీరామరక్ష అన్నారు. బిజెపితోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఓరుగంటి పురుషోత్తం , ఎరగని రాధాకృష్ణ , కటగోజు నాగేంద్ర చారి , మండల సీనియర్ నాయకులు భూమా శ్రీనివాస్ , మండల ఉపాధ్యక్షుడు పూర్ణయ్య, మండల కోశాధికారి బైతు శ్రీరాం మూర్తి, గుండెపంగు సైదులు, బూత్ అధ్యక్షులు మల్లయ్య, బంగారయ్య, శీను, నరేష్ పాల్గొన్నారు.

## బియ్యం అందజేత

**తుర్కపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామానికి చెందిన బర్రె పోచమ్మ ఇటీవల మరణించడంతో ఆమె కుటుంబానికి బొత్త ఫౌండేషన్ ఆధ్వర్యంలో



గ్రామ సర్పంచ్ బొత్త రాములు 50 కిలోల బియ్యాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి బాలరాజు, చాప కిష్టయ్య, ఆలేటి శ్రీశైలం బర్లా అశోక్ ,కూతురు పోచయ్య ,కూతురు కరుణాకర్ పాల్గొన్నారు

## అన్నదానానికి విరాళంగా రూ. లక్ష బహుకరణ

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 6 (ప్రభాతవార్త) :**

యాదగిరిగుట్ట లక్ష్మీనరసిం హస్వామి దేవస్థానంలో సోమవారం తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దంపతులు అన్నదానాని కి 1,01,116 రూపాయలను అన్నదానానికి విరాళంగా ప్రకటించారు ఈ చెక్కును దేవస్థానం అధికారులకు అందజేశారు ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు సురేంద్ర ఆచార్యులు, మాధ వాచార్యులు, శ్రీధరాచార్యులు, అధికారులు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## వార్డు సభ్యులకు శిక్షణ ప్రారంభం



**నడిగూడెం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన నడిగూడెంలో సోమవారం వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎంపీఓ విజయకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీరాజ్ చట్టం 2018 పై అవగాహన కల్పించారు. నాయకత్వ లక్షణాలను ఎలా పెంపొందించుకోవాలో వివరించారు. గ్రామపంచాయతీ విధులు బాధ్యతలను తెలియజేశారు. ఈ పంచాయతీ అప్లికేషన్లపై అవగాహన కల్పించారు. గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యులంతా భాగస్వాములై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశ అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టి ఓ టి నవీన్, వెంకన్న, అరుణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయుడికి సన్మానం



**నడిగూడెం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**

మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు బోళ్ల వెంకటరెడ్డి దంపతులను సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘంఘనంగా ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సన్మానించింది. మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మండల శాఖ అధ్యక్షులు ఎండి ఖలీల్ అహ్మద్, కార్యదర్శి ఎల్ బాలాజీ నాయక్, గౌరవా ధ్యక్షులు బండారు నాగేశ్వరరావు, ఆర్థిక కార్యదర్శి ఎండి ఇబ్రహీం, అసోసియేట్ అధ్యక్షులు అలుగువల్లి అప్పారెడ్డి, జి రామయ్య పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంతాపం

**నడిగూడెం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ ప్రచార కార్యదర్శి మామిడి నరసింహారావు (రిటైర్డ్ ఆఫీసు సబర్డినేట్) ఇటీవల మృతి చెందడంతో సోమవారము నడిగూడెంలో సంతాప సభ నిర్వహించారు. సంఘ నాయకులు నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి విశ్రాంత ఉద్యోగుల సంఘానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ అధ్యక్షుడు ఎండి ఖలీల్ అహ్మద్, కార్యదర్శి ఎల్ బాలాజీ నాయక్, జిల్లా జాయింట్ సెక్రటరీ గుండు అనంత రాములు, మండల ఆర్థిక కార్యదర్శి ఎండి ఇబ్రహీం, గౌరవ అధ్యక్షులు బండారు నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు తూము వెంకటేశ్వరరావు, దున్న అంజయ్య, వేపూరి రాములు, సీనియర్ పెన్షనర్లు వై వెంకట్ రెడ్డి, ఎం నిరంజన్ రెడ్డి, ఎం వీరయ్య, డి వీరయ్య, పాల్గొన్నారు

# ఆయన పేరే మలేరియా డాక్టర్ గా మారిపోయింది

**50 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో వేలాది మందికి సేవలు**

**చౌకైన వైద్యంతో పేదలకు ఆసరాగా నిలిచిన వైద్యుడు**

**తండ్రి చూపిన బాటలోనే వైద్య సేవలు అందిస్తున్న ముగ్గురు కుమారులు**

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 6:**

సుమారు 50 ఏళ్ల క్రితం మండలంలోని కొత్తపల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో సరైన వైద్య సదుపాయాలు లేవు.. ఆరోజుల్లో ఏదైనా గాయం అయితే పసుపు రాయడం, జలుబు, జ్వరం లాంటివి వస్తే భుజాలు,చేతులు, వీపు పై వాతలు పెట్టడం ,మూర్ఛ వస్తే తాళాలు చేతుల్లో పెట్టడం లాంటి నాటు వైద్య పద్ధతుల్ని పాటించేవారు.. అప్పట్లో గ్రామాల్లో అపరిశుభ్రత వల్ల దోమల వ్యక్తి విపరీతంగా ఉండేది. దీంతో దోమలు కుట్టడం వల్ల మలేరియా, టైఫాయిడ్ ఇలాంటి విష జ్వరాలు సోకి ప్రజలు అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతుండేవారు. ఈ క్రమంలోనే 50 ఏళ్ల క్రితం కొత్తపల్లి గ్రామానికి మిర్యాలగూడ నుంచి వైద్యం చేసేందుకు మండలంలోని కొత్తపల్లి గ్రామానికి వచ్చి ఎండి వాహెద్ పేదలకు వైద్య సేవలు అందిస్తూ స్థిరపడిపోయారు. ఈ క్రమంలోనే తరచుగా సోకే వ్యాధులు, అంటు రోగాలకు నాటు పద్ధతి అవలంబిస్తున్న ప్రజలకు అవగాహన కల్పించి శాస్త్రీయ పద్ధతుల్లో వివిధ రోగాలకు చికిత్స అందిస్తూ కొద్దికాలంలోనే ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.. ఆయన చేయి పడిందంటే చాలు ఇలాంటి మొండి జ్వరమైనా, వ్యాధి అయినా నయమవుతుందనే పేరు చుట్టుపక్కల గ్రామాల్లో ప్రసిద్ధి.ఆయన అతి తక్కువ ఖర్చుతో చికిత్స అందించి వ్యాధులను నయం చేసేవారు. నిరుపేదలకైతే ఉచితంగానే వైద్యాన్ని అందించి మానవత్వం ఉన్న డాక్టర్ గా పేరు ప్రతిష్టలు



గడించారు. అనతి కాలంలోనే మంచి డాక్టర్ గా గుర్తింపురావడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా డాక్టర్ వాహెద్ ఇంటికి వచ్చి పలు ర రోగాలకు చికిత్స చేయించుకుని వెళ్లేవారు. ఈ క్రమంలోనే ఆయన పేరే మలేరియా డాక్టర్ గా మారిపోయింది.. వేలాదిమందికి ఆయన వైద్య సేవలు అందించినప్పటికీ ఆయన పేరు తెలిసినవారు చాలా కొద్ది మంది మాత్రమే.. కొత్తపల్లి మలేరియా డాక్టర్ అంటేనే ప్రతి ఒక్కరూ గుర్తుపట్టేంత స్థాయిలో ఆయన వైద్య సేవలు అందించారంటే అతిశయోక్తి కాదు.. అయితే వైద్య రంగంలోనే పేదలకు నిస్వార్ధ సేవ చేయవచ్చని గ్రహించిన ఆయన తన ముగ్గురు కుమారులకు కూడా వైద్యాన్ని నేర్పించి వారు కూడా ఆ రంగంలోనే స్థిరపడేలా చేసి లబ్ద ప్రతిష్టులయ్యారు.. అయితే గత 4 ఏండ్ల క్రితం వాహెద్ వృద్ధాప్యంతో మృతి చెందాడు. తమ తండ్రి వాహెద్ చూపిన మార్గాన్ని అనుసరిస్తూ ఆయన ముగ్గురు కుమారులు ఎంఏ జాహిద్ హమీద్ రషీద్ కూడా తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తూ హాలియా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు సుపరిచితులయ్యారు

## రైతు సంఘం సభ్యత్వంతోనే రైతులకు మేలు

**పెద్దవూర ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

రైతు ఉత్పత్తిదారుల సంఘం తోనే రైతులకు మేలు కలుగుతుందని హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డు నందు రైతు ఉత్పత్తిదారుల సంఘం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ నిపుణులు రేఖ మనోజ్, పాకాల సైదులు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు విధానం, సంఘంలో చేరడం వలన రైతులకు కలిగే లాభాలు, వ్యవసాయ మార్కెటింగ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర సహకార సంఘం ఇన్చార్జ్, సీనియర్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ ్ర, ఏఎంసి చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, సీఈవో వెంకట్ రెడ్డి , స్థానిక పెద్దవూర సర్పంచ్



అయితగోని వెంకటయ్య , స్థానిక ఏ ఈ ఓ లు మధుకర్, రవిచంద్ర, మార్కెట్ డైరెక్టర్స్ ఊరే వెంకన్న, లక్ష్మయ్య స్థానిక పెద్దలు వల్లం వెంకటరెడ్డి, అలుగుబెల్లి ఉపేందర్ రెడ్డి, నర్సిరెడ్డి , కిలారి మురళీకృష్ణ, ఇంద్రకంటి సైదులు, పిఏసిఎస్ సిబ్బంది పలు రైతులు పాల్గొన్నారు

## పేకాట, ఇసుక మాఫియా పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన నోముల భగత్

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 6**

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో పెచ్చు మీరుతున్న అసాంఘిక కార్యకలాపాలు, ఇసుక మాఫియా పై మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ తీవ్ర స్థాయిలోఆరోపణలు చేశారు. నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో నోముల భగత్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యధా రాజా తథా ప్రజా అంటూ రాష్ట్రంలో మంత్రులు పోటీపడి దోచుకుంటుంటే నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకుల అవినీతి అడ్డు అదుపు లేకుండా పోయిందని అన్నారు. నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఇసుక దందా సాగుతుందని ప్రకృతి సంపదను కొల్లగొడుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. పేకాట క్లబ్బులు యదేచ్ఛగా నడుస్తున్న అధికార యంత్రాంగం వీటిని అరికట్టడంలో



విఫలమయ్యారని నోముల భగత్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అనుముల మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు మాజీ ఎంపీపీ చందు సుందర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ రమేష్ జి, 2వ వార్డు ఇంచార్జ్ మహమ్మద్ గని, 7వ వార్డు ఇంచార్జ్ సయ్యద్ ముక్బుద్, 9వ వార్డు ఇన్చార్జి బత్తుల శేఖర్ బాబు, 10వ వార్డు ఇన్చార్జి కోడ విజయ్, ఆదాసు విక్రం, అర్జున్ నాయక్, శివ, మహేష్ నాయక్, మన్సూర్, నజీర్, రవి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ సందర్శించిన ఏ ఎస్ ఓ ల బృందం

**నాగార్జునసాగర్, ఏప్రిల్,6**

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను సోమవారం కేంద్ర సెక్రటేరియట్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ బృందం ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెక్రటేరియట్ ట్రైనింగ్ అండ్ మేనేజ్మెంట్ కన్సల్టెంట్ బాలాజీ ఆధ్వర్యంలో 68 మంది సందర్శించారు. వారం రోజులుగా హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ లో శిక్షణ పొందుతూ భారత్ దర్శన్ లో భాగంగా సాగర్ కి చేరుకున్న వీరికి ప్రోటోకాల్ ఆర్ ఐ దండ శ్రీనివాస్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం వీరు టూరిజం లాంచీలో నాగార్జునకొండ మ్యూజియాన్ని, నాగార్జునసాగర్ డ్యామ్ ను సందర్శించారు. అనంతరం బుద్ధవనములోని బుద్ధ చరితవనం, జాతకవనం, ధ్యానవనం, స్తూపవనాలను సందర్శించి మహస్తూపం సమావేశ మందిరంలో బుద్ధవనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షి ంచారు. వీరికి బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు బుద్ధ దమ్మం గురించి వివరించారు. అనంతరం మహాస్థూపం ధ్యాన మందిరంలో వీరిచే ధ్యానం చేయించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జున కొండ, నాగార్జునసాగర్ డ్యాం, బుద్ధవనం విశేషాలను వివరించారు. వీరితోపాటు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థ టూర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, టూరిజం పోలీసు వేణు తదితరులు ఉన్నారు






## ఎమ్మెల్యేను సన్మానించిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులు



**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 6:**

నాగార్జునసాగర్ నియోజకవర్గ తెలంగాణ మలిదశ ఉద్యమకారులపై తెలంగాణ మలిదశ ఉద్యమ కాలంలో నమోదైన రౌడీ షీట్లను ఇటీవల రద్దు చేసినందుకు స్థానిక నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ని తెలంగాణ మలిదశ ఉద్యమకారులు వారి నివాసంలో వ్యక్తిగతంగా కలిసి శాలువా, పూలమాల తో సత్కరించి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గత సాధారణ ఎన్నికలలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అయినా 250 గజాల ఇంటిస్థలం, ఉద్యమకారుల గుర్తింపు కార్డు, ఉద్యమకారులకు పింఛన్ మంజూరు లను కూడా వీలైనంత తొందరగా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ఉద్యమకారులకు మరింత చేయూతని ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత తొందరలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు వర్ర వెంకటరెడ్డి, గోపిశెట్టి నరసింహ, కమతం జగదీశ్వర్ రెడ్డి, వశికర్ల వినయ్ రెడ్డి, ఎడారి రాము, వద్ది రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గుంటుక మధుసూదన్ రెడ్డి, రావులపాటి ఎల్లయ్య, కోనేటి శ్రీనివాస్, వర్ర రామకృష్ణారెడ్డి, ఎస్డి జావీద్ తదితరులు ఉన్నారు

## కొత్తపల్లి అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం



**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 6:**

అనుముల మండలం కొత్తపల్లి గ్రామం అంగన్వాడీ కేంద్రంలో చిన్న పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ గోవిందమ్మ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నపిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమం చేసి ప్రభుత్వ సంబంధించినటువంటి కార్యాలయం చిన్నపిల్లలకు ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉందనీ అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గార్లపాటి గోవర్ధన్, గ్రామవార్డు సభ్యులు వసంతం, దేవకర్ణ, ఐకెపి సభ్యులు మంగమ్మ, వెంకటమ్మ, గ్రామస్తులు ముత్యాలు, లింగంసేటు తదితరులు పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలి

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

**కట్టంగూర్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త,** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. సోమవారం కట్టంగూర్ మండలంలోని అయిటిపాముల, చెర్వుఅన్నారం, గార్లబాయిగూడెం, కురుమర్తి, కట్టంగూర్, ముత్యాలమ్మగూడెం గ్రామాల్లో ఐకెపి, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకుండా నేరుగా కేంద్రాల్లో అమ్ముకోవాలని సూచించారు. నియోజకవర్గంలో 50 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, రవాణా, మిల్లర్లతో సమన్వయం చేసుకుంటూ కొనుగోళ్ల వేగవతంతం చేయాలని అధికారులకు సూచించారు. కేంద్రాల్లో సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కొనుగోలు విషయంలో రైతులు ఆధైర్య పడవద్దని, చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శేఖర్ రెడ్డి, నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, మండల తహశీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ పెరుమాళ్ళ జ్ఞానప్రకాశ్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, వ్యవసాయ అధికారి గిరిప్రసాద్, పీఏసీఎస్ సీఈఓ బండ మల్లారెడ్డి, ఏపీఎం రాములు, ఆయా గ్రామాల సర్పంచ్ లు తేలు సత్తయ్య, దార సత్తెమ్మ బిక్షం, కడారి సంధ్య వెంకన్న, కట్టంగూర్ ఉప సర్పంచ్ గుండు రాంబాబు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుండు పరమేష్ గౌడ్, బండారు కృష్ణ, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు ఐతగోని రూప్సీ నరసింహగౌడ్, బెజవాడ సైదులు, మాజీ ఎంపీపీ కొండ లింగస్వామి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు, ముత్యాల లింగయ్య, అయితగోని నర్సింహ్మా, సంఘ బంధం అధ్యక్షులు, సీసీలు, ఆయా గ్రామాల సర్పంచులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కొలిపాక సురేందర్ గౌడ్, గుల్లి నరేష్, మాద సైదులు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దపాటి దానయ్య, కేశవులు, మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం, బుచ్చాల వెంకన్న గౌడ్, పాలడుగు హరికృష్ణ, యర్కల శశిధర్ గౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి, కొంపెల్లి యాదయ్య గౌడ్, గుండు శేఖర్ గౌడ్, కోలా భోలేషావలీ, మద్దెల గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బండి సంజయ్ వ్యాఖ్యలు సత్యదూరం

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

**కట్టంగూర్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త,** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేస్తున్న వ్యాఖ్యలు అసత్యం, సత్యదూరమైనవని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల అన్నారు. సోమవారం కట్టంగూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బండి సంజయ్ వ్యాఖ్యలు తెలంగాణ సమాజం తో పాటు దక్షణాది రాష్ట్రాల ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. డిలిమిటేషన్ ప్రక్రియ వల్ల దక్షణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లడమే కాకుండా రెండు, మూడు రాష్ట్రాల్లో సీట్లు పెరగడం మూలంగా దేశ ఔన్నత్యాన్ని దెబ్బతీసే విధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ దక్షణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనీయనని, ఉత్తరాదితో పాటు దక్షణాదిలో కూడా సమానంగా సీట్లు పెంచడం కోసం ప్రయత్నం చేస్తానని చెప్పకుండా అసత్య మాటలు మాట్లాడుతున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి, గాంధీ కుటుంబానికి దేశం పట్ల, దేశ ప్రజల భద్రత పట్ల అపారమైన గౌరవం ఉందని, దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీగాంధీ ప్రాణాలు త్యాగం చేశారని తెలిపారు. దక్షణాది ప్రాంత ప్రజలకు అన్యాయం జరిగితే ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ ప్రతినిధిగా బలంగా మాట్లాడుతా నని సీఎం రేవంత్ రెడ్డి చెప్పగానే బీజేపీ నాయకుల్లో గుండెల్లో బయం మొదలైందన్నారు. వాస్తవాలు మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డిపై బండి సంజయ్ అవాకులు చవాకులు పేల్చడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుండు పరమేష్ గౌడ్, బండారు కృష్ణ, నాయకులు గద్దపాటి దానయ్య, మిట్టపల్లి శివశంకర్, నంద్యాల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొండ లింగస్వామి గౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు, ఎడ్ల పెద రాములు, బుచ్చాల వెంకన్న గౌడ్, గంటెకంపు లింగయ్య, కుంభం అనిల్ రెడ్డి, మర్రి రాజు, రెడ్డిపల్లి వీరస్వామి, అయితగోని నర్సింహ్మా, మాజీ తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాదును కేంద్ర పాలిత ప్రాంతం చేసే ఆలోచన ను మానుకోవాలి

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ గజ్జి రవి

**కట్టంగూర్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త,** హైదరాబాదును యూటీగా చేసే ప్రయత్నాన్ని తెలంగాణ సమాజం తిప్పి కొట్టాలని సిపిఐ (యం. యల్) న్యూడెమోక్రసీ నకిరేకల్ డివిజన్ నాయకులు గజ్జి రవి అన్నారు. కట్టంగూర్ మండలం ఈదులూరు గ్రామంలోని బూరుగు అంజయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ యం యల్ న్యూడెమోక్రసీ మండల ముఖ్యుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా హైదరాబాదును కేంద్ర పాలిత ప్రాంతంగా చేయాలని ఆరోజే కుట్రలు పన్నారని, దాన్ని తెలంగాణ ప్రజలు తిప్పి కొట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించు కున్నారన్నారు. తెలంగాణకు గుండెకాయ అయినా హైదరాబాదును కేంద్ర పాలిత ప్రాంతంగా చేస్తే తెలంగాణ రాష్ట్రం అధోగతి పాలవుతుందన్నారు. ప్రస్తుతం ఢిల్లీ ఆప్ పాలనలో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ఎన్ని కుట్రలు చేశారో ప్రజలు గమనించారని, తెలంగాణను కూడా అలాంటి ఇబ్బందులకు గురిచేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. ఈ కుట్రలో చంద్రబాబుకు కుడా భాగం ఉందన్నారు. హైదరాబాదు ను నేనే అభివృద్ధి చేశానని చెప్పున్న చంద్రబాబు అభివృద్ధి చెందుతున్న తెలంగాణను వెనక్కి నెట్టాలని కేంద్రానికి సపోర్ట్ గా నిలబడ్డాడు అన్నారు. తెలంగాణ ప్రజలది పోరాటాల చరిత్రని, తెలంగాణ ప్రజల మీద పెత్తనం చేయాలనుకుంటే చూస్తూ ఊరుకోమని ఎన్నో పోరాటాలను నిర్వహిస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తూ కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొడతామన్నారు. ఏది ఏమైనా హైదరాబాదును యూటి చేసే దుర్మార్గ ఆలోచనలు మానుకోవాలన్నారు. హైదరాబాదును కేంద్ర పాలిత ప్రాంతంగా చేస్తే భగ్గున మండుతదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ యం .యల్ న్యూడెమోక్రసీ నాయకులు బూరుగు సత్తయ్య, కొండి యాదగిరి రెడ్డి, చింతల అంజయ్య, గడ్డపాటి అంజయ్య, పెరక శ్రీను, గద్దపాటి పాపయ్య, దండెంపల్లి చంద్రయ్య, గజ్జి మల్లయ్య, పెరక మల్లయ్య పాల్గొన్నారు.




# నేటి నుండి సెమిస్టర్ పరీక్షలు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 06**

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ పరీక్షలు నేటి నుండి ప్రారంభమవుతున్నాయని యూనివర్సిటీ సీఓఈ ఒక ప్రకటనలో తెలిపారు .ఈ పరీక్షలకు రెండో సెమిస్టర్‌కు చెందిన 8,500 మంది విద్యార్థులు, నాల్గో సెమిస్టర్‌కు చెందిన 6,110 మంది విద్యార్థులు, ఆరో సెమిస్టర్‌కు చెందిన 5,601 మంది విద్యార్థులు రెగ్యులర్ మరియు బ్యాక్‌లాగ్ విద్యార్థులు హాజరవుతున్నారు. ఈ పరీక్షలు 07 ఏప్రిల్ నుండి మే నెల మొదటి వారం వరకు నిర్వహించబడతాయి. పరీక్షలు రోజుకు రెండు షిఫ్ట్‌లలో నిర్వహించబడతాయి: ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు – 2వ, 4వ, 6వ సెమిస్టర్ రెగ్యులర్ మరియు బ్యాక్‌లాగ్ విద్యార్థులకు మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 5:00 వరకు – 1వ, 3వ, 5వ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ విద్యార్థులకు విశ్వవిద్యాలయం పరిధిలో మొత్తం 29 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. అందులో: నల్లగొండ జిల్లాలో 11 కేంద్రాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 9 కేంద్రాలు, సూర్యాపేట జిల్లాలో 9 కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు సమయపాలన పాటిస్తూ, పరీక్షా నియమ నిబంధనలను కచ్చితంగా అనుసరించి పరీక్షలకు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.




# ఎన్ఎస్ఎస్ వేసవి ప్రత్యేక శిబిరం ముగింపు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 06**

యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సోషల్ సైన్సెస్, జాతీయ సేవా పథకం ( ఎన్ ఎస్ ఎస్ ) యూనిట్1 ఆధ్వర్యంలో మండలంలోని ఎల్లారెడ్డి గూడెం గ్రామంలో నిర్వహించిన ఏడు రోజుల ప్రత్యేక శిబిరం సోమవారం ముగిసింది. ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కాలేజ్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ అరుణప్రియ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త మారం వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు జాతీయ సేవా పథకం ద్వారా సమాజంలోని రుగ్మతలను తొలగించేందుకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో ఉన్న మూఢనమ్మకాలను తొలగించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాల్సి న అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా శిబిరాన్ని విజయ వంతంగా పూర్తి చేసిన విద్యార్థులను మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌ను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా నిర్వహించబడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హిస్టరీ టూరిజం విభాగానికి చెందిన సీనియర్ ప్రొఫెసర్ విజయబాబు, ఎల్లారెడ్డిగూడెం సర్పంచ్ లింగస్వామి, వార్డు సభ్యుడు వాసుదేవ్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ మహమ్మద్ షరీఫ్, డాక్టర్ మాతరి ఆనంద్, అధ్యాపకులు డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ ఒగ్గు సైదులు, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ కాసాని శ్రీనివాస్, డాక్టర్ అనితకుమారి, డాక్టర్ అరవింద్ నాగార్జున, అనిల్ కుమార్, వివేక్ , విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.




# అవయవాలు దానం చేసి ఆదర్శంగా నిలిచిన సుశీలకు దైద ఘన నివాళి

**నకిరేకల్, ప్రభాత వార్త ఏప్రిల్ 06,**



నకిరేకల్ మున్సిపాలిటీలోని పన్నాలగూడెంకు చెందిన కనుకుంట్ల సుశీల (70) ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. ఆమె మృతిచెందినప్పటికీ పదిమందికి ఉపయోగపడాలని నకిరేకల్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. దీంతో మృతురాలి భర్త శంకర్ రెడ్డి, కుమారులు సుధీర్ రెడ్డి, నవీన్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డిలు ఆమె పార్థివ దేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం నల్లగొండ లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నకిరేకల్ లయన్స్ క్లబ్ ప్రతినిధుల ఆధ్వర్యంలో నార్కెట్‌పల్లి కామినేని మెడికల్ కళాశాలకు అప్పగించారు. నేత్రాలను హైదరాబాద్ లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి అందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ మాట్లాడుతూ వ్యక్తి మృతి చెందిన అనంతరం నేత్రాలు కొన్ని గంటల వరకు అలానే ఉంటాయని, వాటిని మట్టిపాలు చేయకుండా దానం చేయడం వల్ల ఇద్దరికి చూపు ప్రసాదించవచ్చని తెలిపారు. శరీర అవయవాలను వైద్య కళాశాలలో విద్యార్థుల ఉపయోగార్థం వినియోగించుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి వేముల పుష్ప, ట్రస్ట్ చైర్మన్ ఎన్. రామ్మోహన్ రావు, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ అశోక్ రెడ్డి, డీసీ ఎర్ర శంభులింగారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్, క్లబ్ కార్యదర్శి సూర్యచందర్ రావు, కోశాధికారి అండె వెంకన్న, క్లబ్ ప్రతినిధి చౌగోని శ్రీనివాస్, సిపిఎం నాయకులు బొజ్జ చిన్న వెంకులు, వంటపాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి ప్రతీక్ పాఠశాలలో అడ్మిషన్ల కోసం బారులు

### తెల్లవారుజామునే పాఠశాల గేట్ల ముందు తల్లిదండ్రులు, విద్యార్థులు నిరీక్షన

### కార్పొరేట్ స్కూల్స్ కు దీటుగా పోటిగా మారిన ప్రభుత్వ పాఠశాల



**నల్గొండ టౌన్ ఏప్రిల్ 06, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ ఉన్నత పాఠశాల బొట్టుగూడలో అడ్మిషన్ల కోసం భారీగా క్యూ లైన్లో తల్లిదండ్రులు, విద్యార్థులు తెల్లవారుజామునే పాఠశాల గేట్ల ముందు క్యూ లైన్ లో బారులు తీరారు. కార్పొరేట్ స్కూల్స్ కు దీటుగా, పోటీగా మారిన ప్రభుత్వ పాఠశాలపై ఆసక్తి పెరిగి అడ్మిషన్ ఫామ్స్ కోసం పోటెత్తారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సొంత నిధులతో అభివృద్ధి చేసిన ఆధునిక విద్యా మందిరం స్మార్ట్ క్లాసులు, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ ల్యాబ్స్ తో విద్యార్థులకు నూతన అనుభవం పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం – తల్లిదండ్రుల విశ్వాసం పెరిగి తమ పిల్లలను పాఠశాలలో చేర్పించాలని పోటీపడుతున్నారు. విశాలమైన క్రీడా మైదానం – చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు – నాణ్యమైన బోధనతో విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా మారడంతో అందరి చూపు పాఠశాల వైపే మళ్లింది. నల్గొండ జిల్లా మాత్రమే కాకుండా ఇతర జిల్లాల నుంచి భారీగా దరఖాస్తులు వస్తున్నాయని, ఇది ప్రభుత్వ పాఠశాల కాదు.. కార్పొరేట్ స్థాయికు దీటైన విశ్వ విద్యాలయం.. అంటూ తల్లిదండ్రుల అభిప్రాయంతో ఉన్నారని, ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్టను పెంచిన మోడల్ స్కూల్గా నిలిచిన కోమటిరెడ్డి ప్రతీక్ బొట్టుగూడ స్కూల్ అని ప్రభుత్వ విద్యకు కొత్త దిశ – మంత్రి విజన్కు ఇదే నిదర్శనమని అంటూ ప్రజల ప్రశంసలు పొందింది. సీట్లు పరిమితంగా ఉండటంతో అడ్మిషన్ కోసం పోటీ తీవ్రంగా ఉంది. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచుతూ.. నల్గొండలో విద్యా విప్లవానికి నాంది పలుకుతున్న బొట్టుగూడ కోమటిరెడ్డి ప్రతీక్ హై స్కూల్ విశేషం.

# పేద " విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసి " విద్య" ను భారంగా చేయడం అన్యాయం.

### సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్.

**దేవరకొండ, ఏప్రిల్ 06,ప్రభాత వార్త :** దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ



సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎంపీ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు ప్రెస్ మీట్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఫీజులను విద్యార్థుల నుంచి వసూలు చేయాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం చాలా అన్యాయమని, 14 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుకు గొడ్డలి పెట్టు అని, ఇది ప్రభుత్వ అసమర్థత, హైకోర్టులో అడ్వకేట్ జనరల్, గవర్నమెంట్ అడ్వకేట్లు సరైన వాదనలు వినిపించకపోవడమే ప్రధాన కారణం అన్నారు. ఈ తీర్పుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని, వెంటనే ప్రభుత్వం అప్పీలు చేయాలని, విద్యార్థుల వద్ద నుంచి ఫీజులు వసూలు చేయొద్దని సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే బకాయిలు చెల్లించన పోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. పెండింగ్ లో ఉన్నటువంటి బకాయిలు 6500 కోట్లను తక్షణమే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. లేనియెడల ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు, నట్వ సుధాకర్, కాటం వెంకటేష్ గౌడ్, శివ, మాలిక్ పాల్గొన్నారు

# రబీ ధాన్యం కొనుగోలుపై కంట్రోల్ రూమ్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఏప్రిల్ 6**

2025 26 రబీ ధాన్యం సేకరణ ప్రారంభమైనందున ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లోని ఫోన్ నెంబర్ 9963407064 నెంబర్కు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం ఆయన జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో రబీ ధాన్యం కొనుగోలుపై ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం రబీలో రైతులు పండించిన ధాన్యానికి క్వింటాలకు గ్రేడ్ "ఏ" రకానికి 2389/ రూపాయలు, సాధారణ రకానికి 2369/ రూపాయల కనీసం మద్దతు ధరను ప్రకటించిందని, ఇదే కాకుండా సన్నధాన్యానికి ప్రోత్సాహంగా క్వింటాల్ కు 500/ రూపాయలు బోనస్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, దాన్యంలో ఎలాంటి తాలు, తరుగు, తేమ వంటివి లేకుండా చూసుకోవాలి, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తేమ కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలతో పాటు, టార్పాలిన్లు, అన్ని రకాల సదుపాయాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ధాన్యం అమ్మకంలో సమస్యలుంటే పైన పేర్కొన్న కంట్రోల్ రూమ్ కు ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని ఆయన రైతులకు సూచించారు.






ఫిర్యాదుల విభాగానికి వచ్చే ఫోన్ నెంబర్లు అన్నింటిని రికార్డు రూపంలో నమోదు చేయాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే వెంటనే అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలని, కంట్రోల్ రూమ్ లో 24 గంటలు విధులు నిర్వహించే విధంగా సిబ్బందికి విధులు కేటాయించాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ రాంపతి తదితరులు ఉన్నారు.

# పూలే - అంబేడ్కర్ జన జాతరను జయప్రదం చేయండి

### కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పిలుపు



**నల్గొండ టౌన్ ఏప్రిల్ 06, ప్రభాతవార్త:** ఏప్రిల్ 19న నిర్వహించనున్న పూలే – అంబేడ్కర్ జన జాతరను జయప్రదం చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పిలుపు నిచ్చారు. సోమవారం నల్గొండ పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవనంలో పూలే– అంబేడ్కర్ జన జాతర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహానీయుల ఆశయ సాధన కోసం కేవిపిఎస్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కుల వివక్ష, అంటరానితనం నిర్మూలించి, మనుషులంతా సమానమనే భావనను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. కులం, మతం ఆధారంగా సమాజాన్ని విభజించడం సరికాదని స్పష్టం చేశారు. దళితుల సమగ్ర అభివృద్ధి కోసం కేవిపిఎస్ అనేక ఉద్యమాలు నిర్వహించిందని, జస్టిస్ పున్నయ్య కమిషన్, ఎస్సీ–ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు, స్మశాన వాటికల భూముల కేటాయింపు వంటి అంశాలలో విజయాలు సాధించిందని తెలిపారు. ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చి నదళిత నిరుద్యోగుల కోసం ఎస్సీ స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయాలి ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలి దాడుల బాధితులకు ఇవ్వాల్సిన పరిహారం వెంటనే చెల్లించాలి సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ బిల్లులను ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేయాలి హాస్టల్లకు పక్కా భవనాలు నిర్మించాలి ఈ సమస్యల సాధన కోసం భవిష్యత్తులో ఉద్యమాలు కొన సాగిస్తామని తెలిపారు. పూలే–అంబేడ్కర్ ఆశయాల సాధన కోసం ఏప్రిల్ 19న నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో ఉదయం 11 గంటలకు ఆట–పాట–మాట కార్యక్రమాలతో జన జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, రాష్ట్ర కమిటీ సభ్యుడు రెమిడాల పరుషరాములు, జిల్లా సహాయ కార్యదర్శులు గాదె నరసింహ, బొల్లు రవీందర్, శ్రీరాములు, వెంకన్న, మణికుమార్, సైదులు, బాలస్వామి, సంజీవ, రమేష్, నరసింహ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక "మాఫియా" కు అడ్డాగా మారిన తాటికోల్ గ్రామం

### అడ్డు వచ్చిన వారిని" భయభ్రాంతు" లకు గురిచేస్తున్న ట్రాక్టర్ యజమానులు.

**దేవరకొండ, ఏప్రిల్ 06, ప్రభాత వార్త :** దేవరకొండ మండల పరిధిలోని తాటికోల్ గ్రామం ఇసుక మాఫియాకు అడ్డాగా మారింది. విచ్చలవిడిగా అడ్డు అదుపు లేకుండా అక్రమంగా ఇసుక తవ్వకాలు చేపడుతున్నారు. అధికార పార్టీ నేతల అండ ఉందనే ధీమతో అనుమతులు లేకపోయినప్పటికీ ఇసుకాసురులు అక్రమ దందా సాగిస్తున్నారని



గ్రామ ప్రజలు వాపోతున్నారు. గ్రామాన్ని ఆనుకొని ఉన్న వాగులో నిబంధనలకు విరుద్ధంగా 24 గంటలు ఇసుకను రవాణా సాగిస్తున్నారు. దీంతో భూగర్భ జలాలు తగ్గి గ్రామంలో తాగునీటి బోర్లతో పాటు వందల ఎకరాలు సాగు చేసే రైతన్నలకు బోరు బావులే ఆధారం ప్రస్తుతం వేసిన వరి, వేరుశెనగ పంటలు బోరు బావుల పైనే ఆధారపడి సాగు చేస్తున్నారు. వాగుకు ఇరువైపులా ఎన్నో బోర్ బావులు ఉన్నాయని, ఇసుక తవ్వకాలతో బోరు బావులలో నీరు అడుగంటి పోయే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు, గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాగులో ఇసుక తవ్వకాలు ఆపాలని రైతులు, గ్రామ ప్రజలు అడగటానికి వెళితే మీరెవరు చెప్పటానికి ఇష్టం ఉంటే మీరుకూడా ట్రాక్టర్ తెచ్చుకొని ఇసుక తవ్వుకోండి కానీ అడ్డు వస్తే మాత్రం చాలా ఇబ్బంది పడతారని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, భయపెట్టి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను ఆపలేక, ఎదుర్కొంటున్న సమస్యలను తట్టుకోలేక గ్రామ ప్రజలు ఆందోళనలో ఉన్నట్లు తెలిపారు. ఇంతకుముందు చాలాసార్లు అక్రమ ఇసుక ట్రాక్టర్లను ఆపి పోలీసులకు అప్పగించారు. కానీ కొందరు రాజకీయ






నాయకుల ఫోన్ కాల్స్ వల్ల పోలీస్ స్టేషన్ కి అలా వెళ్లి ఇలా వస్తున్నారు. ఎలాంటి భయం లేకుండా కొందరు ఇసుక దందా కోసమే ట్రాక్టర్లు కొన్నారని, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇసుక అని చెప్పి లబ్ధిదారుని ఇంటిదగ్గర పోయకుండా ట్రాలీలలోనే ఇసుకను ఉంచి రాత్రిపూట వాళ్లకు అనుగుణంగా ఉండే సమయంలో వేరే ప్రదేశాలకు తరలిస్తున్నారని గ్రామ ప్రజలు ఏప్రిల్ 2వ తేదీన జరిగిన గ్రామ సభలో ఆరోపించినట్లు తెలిపారు. ఈ సమస్యను ప్రధాన సమస్యగా తీర్మానం చేయడం జరిగిందన్నారు. తిరిగి ఎప్పటిలాగే అక్రమ ఇసుక రవాణా జరగడం ఏంటని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ ఇసుక తవ్వకాల వెనుక కొంతమంది అధికార పార్టీ నేతల అండ ఉందని ప్రతిపక్ష నాయకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని అక్రమ ఇసుక తవ్వకాలను ఆపాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# లక్ష్మదేవిగూడెం బీఆర్ఎస్ గ్రామ శాఖ కమిటీ ఎన్నికలు

**బీబీనగర్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని లక్ష్మీ ్మదేవిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆదేశాల మేరకు లక్ష్మీ ్మదేవిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ గాదె ఇంద్రా రెడ్డి, మాజీ నీటి సంఘం డైరెక్టర్ నోముల బలరాం రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జిల్కు పల్లి బసవయ్య ల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. నూతన గ్రామ శాఖ అధ్యక్షులుగా జిల్కపల్లి బాలరాజ్, ఉపాధ్యక్షులు నోముల మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నోముల ప్రశాంత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి ఉల్లంతల సత్యనారాయణ, కోశాధికారి మిర్యాల మహేందర్, సోషల్ మీడియా కన్వీనర్ ఏర్పాగి కోటయ్య లను ఎన్నుకున్నారు.యూత్ అధ్యక్షులుగా జాల శ్రీకాంత్, ఉపాధ్యక్షులు కవ్వాడి ప్రశాంత్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ జిల్కు పల్లి రవీందర్, సంయుక్త కన్వీనర్ దుర్గం నరేష్, కోశాధికారి నోముల ప్రశాంత్ రెడ్డి లను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్న



గ్రామ శాఖ కమిటీలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాదే కవిత నరేందర్ రెడ్డిలు అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మిర్యాల ఆంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ గంగాధరి ఐలయ్య, బీఆర్ఎస్ మండల నాయకులు పల్ల శ్రీనివాస్ రెడ్డి, బిట్ల రవీందర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు కవాడి లక్ష్మారెడ్డి, జిల్కు పల్లి (పెద్ద) బాలరాజు, నోముల బాల్ రెడ్డి, నోముల భాస్కర్ రెడ్డి, జిల్కు పల్లి వెంకటేష్, జిల్కు పల్లి రాజు, జాల మహేష్, ఎల్లంల లింగస్వామి, జిల్కు పల్లి బసవయ్య, దుర్గం రమేష్, నోముల దేవేందర్ రెడ్డి, కుందనపల్లి మల్లేష్, మిర్యాల మల్లేష్ తదితరులు ఉన్నారు

# సెలవుతో సంబంధం లేకుండా చౌటుప్పల్ బొల్లెపల్లి బస్సును రెగ్యులర్ గా నడిపించాలి

**వలిగొండ మార్చి 6 ప్రభాతవార్త :**

సెలవుల పేరుతో ఇతర రూట్ లకు మళ్లించకుండా చౌటుప్పల్ బొల్లెపల్లి బస్సు ను రెగ్యులర్గా నడిపించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని సంగం గ్రామంలో ప్రయాణికులు, గ్రామస్తులతో కలిసి బస్సు ను ప్రతిరోజు నడిపించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేకమంది ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగస్తులు, విద్యార్థులు, భువనగిరి జిల్లా ఆస్పత్రికి, బీబీనగర్ ఎయిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రికి, చౌటుప్పల్, భువనగిరి కి బొల్లెపల్లి మీదుగా అనేక గ్రామాల ప్రయాణికులు ఈ బస్సు పై ఆధారపడి ప్రయాణం చేస్తుంటారని, ఈ మార్గం ద్వారా వచ్చే ప్రయాణికులకు ఈ బస్సు మినహా మీగతా సౌకర్యం లేదని,వెంటనే అధికారులు వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ప్రతిరోజు బస్సు లు నడపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మునుగోడు నియోజకవర్గం నారాయణపురం, చౌటుప్పల్ మండలాల, భువనగిరి నియోజకవర్గం లో భాగంగా ఉన్న వలిగొండ మండలాల నుండి వచ్చే ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బంది పడుతుండడంతో రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు వెంటనే ఆర్టీసీ అధికారులతో చర్చించి ప్రయాణికుల సమస్యల్ని పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగెం గ్రామ మాజీ సర్పంచ్ తాడూరు యాదగిరి,మాజీ ఎంపీటీసీ పబ్బతి మల్లేశం, వివిధ పార్టీల నాయకులు మంద నరసింహ,భీమనబోయిన జంగయ్య,కీసరి పాండురెడ్డి,పన్నాల యాదిరెడ్డి,చంద్రగిరి నరేందర్,వరికుప్పల సత్తయ్య,మీసాల యాదగిరి,జక్కల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ కార్మికులను పనికి దూరం చేస్తున్న ఈ కేవైసీ ని రద్దు చేయాలి

**బీబీనగర్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**

ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులను కష్టాలు పెడుతు ఉపాధి పనికి దూరం చేస్తున్న ఈ కేవైసీని రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.సోమవారం మండల పరిధిలోని అన్నంపట్ల గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో ఉపాధి కూలీల పని ప్రదేశాన్ని సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్న తర్వాత కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం గ్రామీణ పేదలకు రెండు పూటల బువ్వ పెడుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబి జి రామ్ జి చట్టాన్ని తేవడం చాలా దారుణమని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఎర్రటి ఎండలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు 200 నుండి 250 రూపాయల దాటడం లేదని దీనితో తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకుంటారని ప్రశ్నించారు. పని



ప్రదేశంలో తాగడానికి నీళ్లు లేక, మెడికల్ కిట్టు లేక, నీడ లేక కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించి, పని పరికరాలు ఇచ్చి, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని కోరారు. సంవత్సరానికి 200 రోజుల పనిదినాలు కల్పించి, ప్రమాద బీమా సౌకర్యం కూడా ఇవ్వాలని నర్సింహ్మ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బీబీనగర్ మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ డి.సప్న , కార్మికులు కడమంచి లక్షి ్మ , కదారి పావని , బోక్క సులోచన , పాక అయిలయ్య , మల్లమ్మ , ఎర్పుల గంగమ్మ , నీరుడు ప్రమీల , పద్మ , చాట్ల హేమలత , సుజాత , నవనీత, కందాడి లలిత, పల్లె బాలమణి , మట్ట భాగ్యమ్మ , మద్రి పద్మ , బద్దల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రాఘవపురంలో ఇండ్లను నిషేధిత జాబితాలో నుంచి తొలగించాలి

**బీబీనగర్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**

మండలంలోని రాఘవపురం గ్రామం సర్వే నెంబర్ 467, 468, 462 లోగల గృహాలను ఎలాంటి క్రయవిక్రయాలు జరపకుండా నిషేధిత ఆస్తుల జాబితా ( ప్రొహిబిటెడ్ ప్రాపర్టీస్ )లో చేర్చారని, వాటినివెంటనే తొలగించాలని బీఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ డిమాండ్ చేశారు.సోమవారం రాఘవపురం గ్రామానికి చెందిన వార్డు సభ్యులు కలిసి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జక్కి నగేష్ మాట్లాడుతూ రాఘవపురం గ్రామంలో47 నివాస గృహాలు 22. ఎ విక్రయాలు జరపకుండా నిషేధ జాబితాలో చేర్చారు . దాదాపు 70 సంవత్సరాల క్రితం స్థలాలను కొనుగోలు చేసి లక్షల రూపాయలు వెచ్చించి భవనాలను నిర్మించుకోవడం జరిగిందని అకస్మాత్తుగా అవన్నీ కూడా ప్రభుత్వ స్థలాలని వాటిని ఎవరు కూడా



క్రయవిక్రయాలు జరపకుండా అవసరానికి ఏ ఒక్క బ్యాంకు కూడా లోన్స్ మంజూరు చేయకుండా నిషేధించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆ ఇంటికి ఎలాంటి విలువ లేకుండా వారందరూ కూడా నష్టపోయేటువంటి అవకాశం ఉందని, వెంటనే వాటిని నిషేధిత జాబితా నుండి తొలగించాలని. క్రయ విక్రయ హక్కులు కల్పించి పేద ప్రజలకు న్యాయం చేయాలని అన్నారు. లేనిపక్షంలో బాధితుల తరఫున బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని అవసరమైతే త్వరలోనే బాధితులందరినీ కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు రాఘవేందర్ గౌడ్, వార్డు సభ్యులు దొంతి రెడ్డి రాజశేఖర్ రెడ్డి,బుయ్య పాండు గౌడ్, గుంటిమీది విజయ తదితరులు పాల్గొన్నారు

# దేశ అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యం

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా కార్యాలయం ముందు బిజెపి నాయకులు, కార్యకర్తలు జెండా ఆవిష్కరించారు. ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద శక్తివంతమైన రాజకీయ పార్టీ ఏదైనా ఉంది అంటే అది భారతీయ జనతా పార్టీ అని అన్నారు.. మాయ దశరథ,మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, పోతంశెట్టి రవీందర్,చందుపట్ల వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు జైనపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్, గూడూరు మరోత్తమ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కొప్పుల యాదిరెడ్డి, చందా మహేందర్ గుప్తా, సుర్వి శ్రీనివాస్ గౌడ్, దుర్గాప్రతి లక్షీ ్మనారాయణ, జిల్లా కార్యదర్శులు మేడి కోటేష్, వైజయంతి, తడిసిన మల్లారెడ్డి,జిల్లా కార్యాలయ కార్యదర్శి మంగు నర్సింహా రావు, పంచద్దుల బలరాం, ఎంజాల నరసింహారావు, మాజీ కౌన్సిలర్ బోర్ర రాకేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాల్లబండి కృష్ణచారి, కొల్లోజు సతీష్, రత్నపురం శ్రీశైలం, ఎంగిలి లక్ష్మణ్, ఎండి మహమ్మద్, కొల్లి చెల్లిమ్మ మల్లికార్జున్, కానుకుంట్ల రమేష్, ఎదగాని సంతోష్, ముత్యాల సాయి కిరణ్ తదితరు పాల్గొన్నారు




# కరాటే పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపిన ఉపాధ్యాయులు



**రామన్నపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

ఈ నెల ఐదున భువనగిరి లోని ప్రశాంతి పాఠశాల ఆవరణలో జరిగిన రాష్ట్రస్థాయి ఆల్ స్టైల్స్ కరాటే పోటీల్లో మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. సోమవారం విజయాన్ని సాధించిన విద్యార్థులను ఆ పాఠశాలల ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఇంద్రపాలనగరంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కే .లాస్య, బి .శిరీషలు ప్రథమ బహుమతులను సాధించారు. టి. ఇందు, ఎం. ప్రత్యూష, కే. దేవికలు ద్వితీయ స్థానాన్ని గెలుపొందారు. ఎన్నారం ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్.వరూధిని, ప్రథమ బహుమతిని ఎస్ .చందు ద్వితీయ బహుమతిని, అలాగే శరణ్య అమృత రమాదేవి మణితేజలు తృతీయ బహుమతులను గెలుపొందారు.పల్లివాడ యు.పి.ఎస్ పాఠశాలకు చెందిన జటంగి స్వాతి, నిఖిత లు ప్రథమ బహుమతులను సాధించగా, యాదాసు అక్షి త రేష్మలు ద్వితీయ బహుమతి అందుకోగా దివ్యశ్రీ సీతు, అక్షి తలు తృతీయ స్థానాన్ని సాధించారు. అలాగే మునిపంపుల జిల్లా పరిషత్ హై స్కూల్ లోని ఉమాదేవి జ్యోత్స్న మహేశ్వరి లు, దుబ్బాక జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన సోనీ నందిని గాయత్రి అక్షి త ప్రవల్లికలు తృతీయ బహుమతులను సాధించారు. సోమవారం ఆయా పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో ఘనతను సాధించిన విద్యార్థులను పాఠశాలల ఉపాధ్యాయుల బృందం అభినందించారు. ఈ సందర్భంగా ఇంద్రపాలనగరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే శేఖర్ సర్పంచ్ గర్దాసు విక్రమ్ లు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థునులకు ఆత్మరక్షణ కోసం, ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి కరాటే అవసరమని, తప్పనిసరిగా కరాటే ఇలాంటి యుద్ధ విద్యలలో శిక్షణను తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మునిపంపుల ప్రధానోపాధ్యాయులు దుర్గి స్వామి, ఎన్నారం ప్రధానోపాధ్యాయులు కమలాదేవి, దుబ్బాక ప్రధాన ఉపాధ్యాయురాలు చల్లా భవాని, పల్లివాడ ప్రధానోపాధ్యాయురాలు రాచకొండ సుధారాణి లతోపాటు కరాటే సీనియర్ ఇన్స్పెక్టర్ అప్పం చెన్నకేశ్వర్, కరాటే కోచ్ తెల్లా ప్రసాద్,ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# జాతీయస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైన వెల్లంకి పాఠశాల విద్యార్థులు

**రామన్నపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**




ఈ నెల 9 నుండి పది వరకు ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్ లోని కళింగ స్టేడియంలో జరగబోయే అండర్ 14 రగ్బీ పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుండి మండలంలోని వెల్లంకి జిల్లా పరిషత్ పిఎం శ్రీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఆడెపు అలేఖ్య, మేకల నాగసుప్రియలు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు టి సురేందర్ రెడ్డి సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఘనతను సాధించిన విద్యార్థులకు, విద్యార్థులకు ప్రత్యక శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన పి.డి అంబటి రేణుకలకు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు

## ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ విజయవంతం

మిర్యాలగూడ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకం విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సన్న బియ్యం పథకం ద్వారా పేద ప్రజలకు అందుతున్న మేలును చాటి చెప్పేలా వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్,తన కుటుంబ సభ్యులు లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ప్రజా ప్రతినిధులకు ప్రజలకు మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి అందరూ ఒకటే అనే భావనను ఈ కార్యక్రమం ద్వారా చాటి చెప్పారని పలువురు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలోని అధికారులు, మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి,



తాసిల్దార్ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, మిర్యాలగూడ వన్ టౌన్, టూ టౌన్ సిఐలు నాగభూషణరావు, జెట్టి సోమనరసయ్య, రూరల్ సీఐ పి.ఎన్.డి. ప్రసాద్, మిర్యాలగూడ పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ చల్లా శ్రీనివాస్ యాదవ్, కౌన్సిలర్లు సోమ సుందర్, ఆంగోతు చక్రి నాయక్, అవట శ్రీనివాస్, పందిరి అనిత, గడ్డం దీపిక విజయ్,సర్పంచులు బెదు దూరి వెంకటరెడ్డి, చిలకల మురళి యాదవ్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు కంచగట్ల లింగయ్యయాదవ్, సా రెడ్డి శంకర్ రెడ్డి భాసాని గిరి, బలరాం నాయక్, మచ్చ వెంకన్న, శ్రీనివాస్ శ్రేణులు, బిఎల్ఆర్ బ్రదర్స్, అభిమానులు పాల్గొన్నారు.

## పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మిర్యాలగూడ, ఏప్రిల్ 6. ప్రభాతవార్త:.

అర్హులైన పేదలందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష ్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్) అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి ..2.55 కోట్ల విలువ గల కల్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో అన్ని వర్గాల ప్రజలకు రాజకీయాలకతీతంగా ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్సీ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా



నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరు సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి,, గాయం ఉపేందర్ రెడ్డి, కౌన్సిలర్లు దైద సోంసుందర్, ఆంగోతి చక్రి నాయక్, గడ్డం దీపిక విజయ్, సర్పంచులు బెదుదూరి వెంకటరెడ్డి, చిలకల మురళియాదవ్, నాయకులు మహబూబాలి, శాగ జలంధర్ రెడ్డి, బాసానిగిరి, కంచ గట్ల లింగయ్యయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## నియంత్రణ నిబంధనలమేరకు ఇటుకబట్టీలు నిర్వహించాలి

మిర్యాలగూడ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

కాలుష్య నియంత్రణ నిబంధనలమేరకు ఇటుకబట్టీలు నిర్వహించాలని బట్టీల నిర్వాహకులను జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్ ఆదేశించారు. సోమవారం మిర్యాలగూడ పరిధిలో కొనసాగుతున్న ఇటుక బట్టీలను స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి తో కలిసి పరిశీలించిన కలెక్టర్ మాట్లాడారు. ఇటుక బట్టీల వల్ల దుమ్ము, ధూళి, పొగ సమస్య తీవ్రంగా ఉందని ఫిర్యాదులు అందినట్లు పేర్కొన్న కలెక్టర్ ప్రజారోగ్యం, భద్రతకు విఘాతం కలిగిస్తే సహించేది లేదన్నారు. చర్యలను సహించబోమన్నారు. ఇటుక బట్టీల



నుంచి దుమ్ము, ధూళి వెదజల్లకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బట్టీల నిర్వాహకులు పూర్తి అనుమతులతో పాటు పొల్యూషన్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని యజమానులను ఆదేశించారు. ఆయన వెంట సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు ఉన్నారు.

## అర్వపల్లి నాయబ్ తహసీల్దార్‌గా ఎస్. అశ్వని నియామకం

జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 06 (ప్రభాతవార్త)



:అర్వపల్లి నాయబ్ తహసీల్దార్‌గా ఎస్. అశ్వని బాధ్యతలు స్వీకరించారు. ఆమె నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి నుంచి డిప్యూటీ తహసీల్దార్ (డీటీ)గా బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆమెకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష ్యంగా పనిచేస్తానని ఎస్. అశ్వని తెలిపారు

## మండల కేంద్రంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మద్దిరాలఏప్రిల్6ప్రభాతవార్త

: మండల కేంద్రంలోని బిజెపి మండల పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపిమండల కన్వీనర్ వల్లపు అశోక్, జెండావిష్కరణ చేశారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వంగూరి రమేష్ మాట్లాడుతూ 2028 2029 సంవత్సరంలో బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి తేవడానికి కృషి చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీహరి మహేష్ యాకయ్య మల్లయ్య భూతం మల్లేష్ వెలుగు రమేష్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## టీకా కరణ కార్యక్రమాన్ని సద్వినియో గం చేసుకోవాలి.

త్రిపురారం, ఏప్రిల్ 6. ప్రభాతవార్త:.

పశువులకు సోకే గాలికుంటు వ్యాధి నివారణ కొరకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన టీకాకరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ చందూరి నాగేంద్ర అన్నారు. సోమవారం మండలంలోని కంపాలపల్లి, అప్పలమ్మ గూడెం గ్రామాలలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరంలో 37 ఆవులకు, 407 గేదెలకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనస స్వప్న అశోక్, అంజనపల్లి పశువైద్యాధికారి డాక్టర్ సంకల మద్ది శశికళ, సిబ్బంది ఆసీం హుస్సేన్, రాం కోటి, గోపాల మిత్రులు అశోక్ సైదులు తదితరున్నారు

## ఐకెపి సెంటర్ ను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

హాలియా, ప్రభాత వార్త, ఏప్రిల్ 6:

అనుముల మండలం రామడుగు గ్రామంలో ఐకెపి సెంటర్ ను హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కచ్చితంగా బస్తా కి 40 కేజీల 700 గ్రాములు మాత్రమే తూకం వేయాలని అంతకుమించి వేసినట్లయితే చట్టపరంగా చర్యలు అధికారులు తీసుకుంటారని రైతులకు ఎటువంటి సమస్యలు ఇబ్బందులు రాకుండా సంఘం సభ్యులు చూసుకొని సజావుగా నడిపించాలని పలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సి రెడ్డి, ఉపసర్పంచ్, పెద్దలు నిమ్మల లక్ష్మారెడ్డి, గ్రామ రైతులు, సంఘ బంధం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## మోదీ విధానాలతోనే బీజేపీ అతిపెద్ద పార్టీ గా ఆవిర్భావం

మిర్యాలగూడ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



అంతర్జాతీయంగా ప్రధాని మోదీ అనుసరిస్తున్న సమగ్ర ఆర్థిక అభివృద్ధి విధానాల వల్ల ప్రపంచంలోనే బీజేపీ అతి పెద్ద పార్టీ గా ఆవిర్భావించింది అని పార్టీ రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్ రావు అన్నారు. సోమవారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మిర్యాలగూడ పార్టీ కార్యాలయంలో సాధినేని బీజేపీ జెండాను ఎగురవేసి మాట్లాడారు. ప్రపంచానికి దిక్సూచిగా భారతదేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీకే దక్కుతుంది అన్నారు. కార్యక్రమంలో నాయకులు సజ్జల నాగిరెడ్డి, కన్నానంతరెడ్డి అశోక్,తల్లం అశోక్,తుమ్మలపల్లి హనుమంత్,చిలుకూరి శ్యామ్,ఎడ్ల రమేష్, లక్ష్మారెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి లు భాషిపాక శంకర్, కొంగరి నాగరాజు, కంచుకోమ్ముల వేణు, శృతి,చిలుకూరి వెంకటేశ్వర్లు, మట్టారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం

మాడుగులపల్లి, ఏప్రిల్ 06ప్రభాతవార్త



మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో డిఆర్డిఒ,పి డి శేఖర్ రెడ్డి,ఆధ్వర్యంలో గారకుంట పాలెం,ఐకేపీ కేంద్రాన్ని ప్రారంభించగా, ఇందుగుల, చెరువుపల్లి గ్రామాలలో, డిసీసీబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పిఏసీఎస్ తిప్పర్తి సీఈఓ భిక్ష మయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్ రెడ్డి, పాముల పాడు, ఆగమోత్కూర్,గురప్ప గూడెం,చిరుమర్తి గ్రామాలలో, ఎమ్మార్వో సరోజ పావని, ఏపీఎం మధుసూదన్,ఆర్ ఐ శ్యాం, గారకుంట పాలెం సర్పంచ్ పెద్ది కృపాకర్, ఉపసర్పంచ్, లక్ష్మా రెడ్డి, వడ్డే సైదిరెడ్డి, కునుకుంట్ల అంజయ్య,అండెం యాదయ్య, వెంకటాచారి, మహిళా సంఘం సభ్యురాళ్లు గ్రామస్తులు, రైతులు తదితరులున్నారు.

## నెలాఖరులోగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందించాలి



మిర్యాలగూడ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఈ నెలాఖరు లోగ లబ్ధిదారులకు అందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే మాట్లాడారు. తాగునీటి సరఫరా, విద్యుత్ సదుపాయం, ప్లంబింగ్ పనులు, టాయిలెట్లు, రోడ్లు డ్రైనేజ్ తదితర మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించాలని కోరారు. పెండింగ్ పనులు పూర్తి చేసి ఈ నెలాఖరులోగా లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణఅమిత్, జిల్లా గృహ నిర్మాణశాఖ పిడి రాజ్ కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్, కమిషనర్ శ్రీనివాస్,ఆర్అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం నూతన పట్టణ కమిటీ ఎన్నిక

కార్యదర్శిగా రేపాకుల మురళి,అధ్యక్షుడిగా పాశం వీరబాబు ఎన్నిక



**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** హుజూర్ నగర్ తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్షుడిగా పాశం వీరబాబు ప్రధాన కార్యదర్శిగా రేపాకుల మురళి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం పట్ట ణంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన తెలంగాణ రైతు సంఘం పట్టణ 4 వ మహాసభ లో ఈ నూ తన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఎన్నికలో భాగంగా అధ్యక్ష కార్యదర్శులతో పాటు 12 మంది కార్యవర్గ సభ్యులతో నూత న కమిటీ ని ఏర్పాటు చేశారు. నూతన రైతు సంఘం కార్యదర్శిగా నియమించబడిన రేపాకుల మురళి మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్య లపై రాజీలేని పోరాటాలు చేస్తామని, రైతు పండించిన పంటలకు మద్దతు ధర ఇచ్చేలా ఉద్యమి స్తామన్నారు. స్వామినాథన్ కమి షన్ సిఫార్సులను వెంటనే అమలు చే యాలని కోరారు. రాష్ట్రం లో సన్నబియానికి రూ 800 బోనస్ ఇవ్వాలని కోరారు. కౌలు రైతులకు ప్రభుత్వం గుర్తింపు కార్డు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయ కులు దుగ్గి సాయిబాబా, చిన్నం వీరమల్లు, జక్కుల వెంకటేశ్వర్లు, సాముల గోవిందమ్మ, కె వెంకన్న, వీరస్వామి, ఇందిరాల లక్ష్మి, శ్రీను పి సత్యనారాయణ రెడ్డి, గుండు భద్ర మ్మ, ఒట్టికూటి విజయ ఎల్ రాజు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

నేరేడుచర్ల ఏప్రిల్ 6 ప్రభాతవార్త



భారతీయ జనత పార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం నేరేడుచర్ల లో నిపార్టీ కార్యాలయం లో పట్టణ,మండల కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా పట్టణ,మండల అధ్యక్షులు కొణతంనాగిరెడ్డి,చింతకుంట్లరాజేష్ రెడ్డి లు అట్టి జెండాను ఆవిష్కరించిన అనంతరంమాట్లాడుతు కేంద్రంలో మోడీ నాయకత్వం లో భారత దేశం వేగంగా అభివృద్ధి చెందుతున్నది అని ప్రస్తుతం అమెరికా,ఇజ్రాయల్,ఇరాన్ యుద్ధం లో ప్రపంచం ఇందనం,గ్యాస్,ఇతర నిత్యావసర వస్తువుల విషయం లో సంక్షోభం ఎదుర్కొంటుండగ భారత దేశం ఎలాంటి సంక్షోభం లేకుండా ప్రశాంతం గా ఉందన్నారు, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు,రాబోయే 5 రాష్టాల ఎన్నికల లో 202829 లో జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధిస్తుంది ధీమా వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమం లో జిల్లా కోశాధికారి తాళ్లనరేందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు సంకలమద్దిసత్యనారాయణ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి,కాలం నాగయ్య.జిల్లా నాయకులు ఆకుల జగతయ్య,సీనియర్ నాయకులు ఉరిమల్లరామూర్తి,కాంపెల్లినారాయణ రెడ్డి, కొప్పు.లక్ష్మీనారాయణ, నందిపాటిహిందూజా, బస్సా విమల, కృష్ణవేణి, సురేష్ పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రాలలోనే పౌష్టికాహారం

నేరేడుచర్ల ఏప్రిల్ 6 ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాలలోనే గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు పౌష్టికాహారం లభిస్తుందని నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి అన్నారు, ఆయన సోమవారం స్థాని క మున్సిపాలిటీ పరిధిలో ఆరవ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సదుపాయాలను సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు అనంతరం పౌష్టికఆహారం, బాలామృతం గుడ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య లక్ష్మి సభ్యులు అంగన్వాడీ టీచర్ సరిత ఆయా గర్భిణీ స్త్రీలు బాలింతలు విద్యార్థులు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభూ శివలింగమునకు ఏకాదశ రుద్రాభిషేకములు

మేళ్ళచెర్వు ఏప్రియల్ 6 ప్రభాతవార్త:



స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామివారి ఆలయములో సోమవారం లక్ష్మీపంచమి సంధర్భముగా శ్రీస్వయంభూ శివలింగమునకు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, బిల్వఅర్చనలు, పంచామృత అభిషేకములు, నందీశ్వరునికి విశేష అర్చనలు, ఆరాధనలు, మహాలింగార్చన, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, అన్నప్రసాద వితరణ, విశేషఅర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో చైర్మన్ పెండ్లి లచ్చయ్య, కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయ శర్మ, సాయిమహేశ్ శర్మ, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సిఐటియు తొలి అధ్యక్షుడు బి.టి. రణదీవే వర్ధంతి

హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :




సెంట్రల్ ఇండి యా ట్రేడ్ యూనియన్ (సి ఐ టి యు ) కార్మిక సంఘం తొలి అధ్యక్షుడు బీటీ రణదీవే వర్ధం తి కార్యక్రమాన్ని సోమవారం సిఐటియు అనుబంధ శిల్పక ళా బిల్డింగ్ వర్కర్స్ యూనియ న్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా బి.టి. రణదీవే చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనం గా నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు, పట్టణ కార్యదర్శి కొమర రాజు మాట్లా డుతూ, 1970లో కలకత్తా నగ రం లో జరిగిన కార్మిక సంఘా ల మహా సభ లో భాగంగా సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సీఐటీయూ ) స్థాపించడం జరిగిందని ఈ సంస్థకు తొలి అధ్య క్షుడిగా బి.టి. రణదీవే బాధ్య తలు చేపట్టి బలమైన కార్మిక ఉద్య మాలు నడిపారని కొని యాడారు. రణదీవే ఆశయ సాధనలో భాగంగా కార్మికుల హక్కుల కోసం ఐక్యంగా పోరా డాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ములకలపల్లి పద్మ, పట్ట ణ కోశాధికారి కంచుపాటి రాంబా బు, పెయింటింగ్ వర్కర్స్ యూని యన్ అధ్యక్షులు షేక్ నాగుల్ మీ రా, స్లాబ్ మిల్లర్ వర్కర్స్ యూని యన్ కన్వీనర్ ఉప్పతల రామకృ ష్ణ, కర్నే నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## 77 శాతం ఇంటి పన్ను వసూలు

నేరేడుచర్ల ఏప్రిల్ 6 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీలో 2025 2026 సంవత్సరానికి 77 శాతం ఇంటి పన్ను వసూలు అయినట్లు మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజులు తెలిపారు, ఒక కోటి 35 లక్షల రూపాయల ఇంటి పన్ను వసూలు లక్ష్యం కాగా ఒక కోటి ఒక లక్ష రూపాయల ఇంటి పన్ను వసూలు అయినట్లు వెల్లడించారు, 20262027 ఆర్థిక సంవత్సరానికి ముందస్తుగా ఈ నెల 30 వరకు ఇంటి పన్ను చెల్లించే వారికి 5 శాతం పన్ను రాయితీ లభిస్తుందని ఈ అవకాశాన్ని గృహస్తులు ఉపయోగించుకోవాలని కోరారు




## అర్హులకు నూతన సామాజిక పెన్షన్లు మంజూరు చేయాలి

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** హుజూర్ నగర్ పట్టణం లో అర్హు లైన పేదలు, వితంతువులు, దివ్యాంగులకు నూతన చేయూత సామాజిక పింఛన్లు అందించి వారిని ఆదుకోవాలని డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ మైనా ర్టీ నాయకులు ఎస్.కె మన్సూర్ అ



లీ కోరారు. సోమవారం అర్హులైన వృద్ధులు, వితంతువులు ఇతర పేదలతో కలిసి నూత న పింఛన్లు మంజూరు చేయాలని కోరుతూ మున్సిప ల్ కమిషనర్ బి శ్రీనివాస్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపా లిటీ పరిధిలో నూతన పింఛన్ల కో సం ఎంతోమంది పేదలు వితంతు వులు వికలాంగులు దరఖాస్తులు చేసుకు న్న మంజూరు కాకపోవడం తో అనేక ఇబ్బందులు పడుతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం లో ని అన్ని వర్గాల, రంగాల ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి అనేక పథ కాలు ప్రవేశపెట్టిన కొంతమంది అధి కారుల వల్ల ప్రభుత్వ పథకాలకు అర్హులైన పేదలు, వృద్ధులు బడుగు వర్గాలు నోచుకోకుండా పోతున్నార ని అధికారులు సహకరించి అభివృ ద్ధి పథంలో వారిని భాగస్వాములు చేసి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సామాజిక పింఛన్ల కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారు లు వేముల వెంకన్న, మద్ధం కనక య్య, పి ప్రభాకర్ రెడ్డి, ఉప్పతల శ్రీను, ఎలక మాధవి, వి.సైదులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నా రు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**హుజూర్ నగర్ రూరల్, ఏప్రిల్ 06,ప్రభాతవార్త** ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను అన్ని గ్రామలల్లో వెంటనే ప్రారంభించి,రైతులకు మద్దతు ధర కల్పించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హుజూర్ నగర్ మండల పరిధిలోని అమరవరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ ప్రభుత్వం సన్న వడ్లు కొంటున్నామని చెప్తున్న ఇంకా కొన్ని గ్రామాలలో ఐకెపి సెంటర్లే ఓపెన్ చేయకపోవడం దురదృష్టకరమన్నారు. గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు లేని చోట ఇష్టారాజ్యంగా దళారీలు చెప్పిన రేటుకి రైతులు అమ్ముకునే పరిస్థితి వచ్చిందన్నారు .రాష్ట్రంలో మూడు విడతల రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని, రైతు రుణమాఫీ అందరికీ జరిగే విధంగా చూడాలని కోరారు .అకాల వర్షాలు పడే సూచన ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలకు టార్పిలీన్లు అందుబాటులో ఉంచాలన్నారు . వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి రూ.12,000 ఇవ్వాలని ,అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తెస్తున్న విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాసిం, మాదూరి నరసింహ చారి, తేనె సీతారాములు ,కట్ట చిన్న గోపాలరావు ,శాఖమూరి. కృష్ణమూర్తి ,పారేపల్లి .శ్రీనివాస్ ,కొండలు, సైదులు ,వెంకన్న, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## గణపురం యువజన సంఘ సమావేశం

**రాజాపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో గణపురం యువజన సంఘ సమావేశం అధ్యక్షులు, మూడవ వార్డు సభ్యులు ఘనపురం శ్రీకాంత్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు పాల్గొనగా గ్రామ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు. సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ఏకాగ్రేవంగా తీర్మానించారు ఈ కార్యక్రమంలో సభ్యులు గణపురం నరేందర్, సిద్దేశ్వర్, మధు, చక్రపాణి, చంద్రమౌళి, భావానందం, శ్రీను, ప్రశాంత్, అనిల్, నితిన్, అరవింద్ ఉన్నారు.

## గొలుసు కట్టు చెరువులు నింపాలి

**రాజాపేట ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

రాజాపేట బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ 15వ ప్యాకేజీ కాలువ ద్వార మండలంలోని అన్ని గోలుసు కట్టు చెరువులను నింపి సాగు జలాలు అందించాలనిసోమవారం డిమాండు చేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేకల రమేష్, మాజీ మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు, కిసాన్ మోర్చా మెండు భగవాన్ రెడ్డి, సాధన బోయిన శెంకర్, కుమ్మరి లక్ష్మణ్, చిగుళ్ళ బీరయ్య, జన్నా సిద్దులు,దిడ్డి సత్యనారాయణ, నాగపురి ప్రవీణ్, బండిసిద్దులు పాల్గొన్నారు

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**తుర్కపల్లి ,ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం మోతీరామ్ తండా, బబ్లు నాయక్ తండాలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచులు ధరావత్ కమ్లి ,మాలోతు మంగ్తి ధర్మయ్య లు ప్రారంభించారు. డాక్టర్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న గేదలు ఆవులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలను ఇప్పించుకోవాలని అన్నారు. గ్రామంలో 181 పశువులకు టీకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ శేఖర్, వెటర్నరీ అసిస్టెంట్స్ శంషొద్దీన్, రాఘవేందర్, బైఫ్ ప్రవీణ్, గోపాలమిత్రలు బాలేష్, వీరు ,రైతులు ధరావత్ సురేష్, మాలోతు ప్రవీణ్, బానోతు లక్ష్మణ్ హనుమ, బీము మాలక్, బీమా, శ్రీహరి ,మాలోత్ బాలాజీ, మాలోతు టీంకు పాల్గొన్నారు

## మట్టి దుమ్ము సమస్య పరిష్కారానికి శ్రీకారం.



**ఆలేరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**

ఆలేరు పట్టణంలోని మెయిన్ రోడ్డుకు ఇరువైపులా వ్యాపారస్తులు, పాదాచారులు, వాహనదారులు ఎదుర్కొంటున్న మట్టి దుమ్ము సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ చర్యలు ప్రారంభించారు. ఈ మేరకు మట్టి దుమ్మును తొలగించే పనులను అధికారులతో కలిసి ప్రారంభించారు. చాలా కాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో మున్సిపల్ సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి మాస్కులను పంపిణీ చేశారు. పనులు నిర్వహించే సమయంలో సిబ్బంది రక్షణకు ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయం అని ప్రజలు పేర్కొన్నారు. చాలా రోజులుగా పరిష్కారం లేకుండా ఉన్న ఈ సమస్యను తీర్చినందుకు చైర్‌పర్సన్‌తో పాటు పాలకవర్గానికి స్థానిక వ్యాపారులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

**తుర్కపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని సర్పంచ్ బొత్త రాములు అన్నారు .సోమవారం తుర్కపల్లి మండలం ఇంద్రనగర్ గ్రామాల్లో ఎంపీపీ ఎస్ పాఠశాలను సందర్శించారు. ఈ ఇంద్రనగర్ సర్పంచ్ లక్ష్మి రామచంద్రం తో కలిసి బడిబాట నిర్వహించారు. అనంతరం మాట్లాడు తూ ఐదవ తరగతి విద్యార్థులని గంధ మల్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు పంపించాలని బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. పిల్లల కోసం కాలినడకన కాకుండా ఆటో సదుపాయాన్ని కల్పిస్తామని బొత్త రాములు హామీ ఇచ్చినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లక్కు సుజాత, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు

## పంట పొలంలోకి మురికి నీరు...చర్యలు తీసుకోవాలని వినతి.

**... రాజాపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**



రాజపేట మండల కేంద్రం లోని గ్రామపంచాయతీకి సంబంధించిన మురికి కాలువ నీరు తమ వ్యవసాయ పొలంలోకి వస్తుందని చర్యలు తీసుకుని న్యాయం చేయాలని రైతు సందేల బాలరాజు సోమవారం గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. 139, 142 సర్వే నెంబర్లలోని 1 20 ఎకరాలు భూమి వ్యవసాయ క్షేత్రంలోకి గ్రామపంచాయతీ మురికి కాలువ పంపించినట్లు దీంతో భూసారం తగ్గి తీవ్రంగా నష్టం కలుగుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో కూడా కలెక్టర్, డిపిఒ లకు కూడా ఫిర్యాదు చేసినట్లు బాలరాజు పేర్కొన్నారు. న్యాయం చేయాలని కోరారు.

## బిజెపి పార్టీ ఆవిర్భావ వేడుకలు



**రాజాపేట ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆవిర్భావ వేడుకలు సోమవారం మండలంలో ఘనంగా జరిగాయి. పార్టి పతాకం ఆవిష్కరణ చేసి అనంతరం స్వీట్లు పంపిణి చేసారు. కార్యకర్తలను ఉద్దేశించి మండల అధ్యక్షులు మేకల రమేష్ మాట్లాడుతూ పార్టి ఆవిర్భవించి 46 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గతంలో పార్టి కోసం పనిచేసిన సీనియర్ నాయకులను గుర్తు చేసుకొని వారి త్యాగాలకు విలువనిచ్చేలా తెలంగాణలో కూడా అధికారంలో రావడానికి ప్రతి కార్యకర్త మరింత సమయం ఇచ్చి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ కోయ మధు, తాజా మాజీ ఎంపిటిసి దాచేపల్లి రాజు, పట్టణ అధ్యక్షులు సాధనబోయిన శంకర్, గాండ్ల నర్సింగరావు,చిగుళ్ల బీరయ్య, దాచేపల్లి శ్రీనివాస్, సోమసాని చెంద్ర మోహన్, జన్నా సిద్దులు, మెండు భగవాన్ రెడ్డి,బూర్గు శేఖర్ రెడ్డి, పంది రాజు, నాగపూరి పుల్లయ్య,సంగెమ్ వేణు,సకినాల చిరంజీవులు, దేశపాండే ప్రసాద్, ఐరేణి శ్రీధర్, బండి సిద్దులు,పిసిక వెంకటేష్, గిద్ది సత్యనారాయణ, బల్ల కృష్ణ, కాకల సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ అభివృద్ధికి దోహదం :

**రాజాపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

గ్రామ అభివృద్ధికి, వార్డు సభ్యుల విధులు పూర్తిగా తెలుసుకునేందుకు శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందని ఎంపీడీవో నాగవేణి, ఎంపీవో ఆవుల కిషన్ లు అన్నారు. సోమవారం రాజాపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పాలనపై 2వ బ్యాచ్ వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడారు. 4 నుండి 10 తేది వరకు జరుగుతావని ఇట్టి శిక్షణ కు వార్డు సభ్యులు అందరు ప్రతి రోజు ఉదయం 9:00 గంవరకు హాజరు కావలని కోరారు. గ్రామాలను అభివృద్ధి పదంలో నడిపించు కోవాలని నూతనంగా ఎన్నికైనటువంటి వార్డు మెంబర్లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగవేణి కోరారు. ఈ కార్యక్రమం లో మండల పంచాయతీ అధికారి కిషన్ టి. ఓ. టి లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కొత్త కాలనీలో భక్తి, శ్రద్ధలతో బోనాలు

**. రాజాపేట ఏప్రిల్ 6 ప్రభాతవార్త**



రాజాపేట లో గురుకుల హాస్టల్ పక్కన కొత్త కాలనీలో నల్ల పోచమ్మ అమ్మవారి బోనాలు సమర్పించి జాతర నిర్వహించారు. కాలనీవాసులు ఎంతో భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించు కున్నారు గుడి కట్టడానికి పబ్బోజు రాధమ్మ, ఉట్కూరి మాధవి లు ఎంతో కృషితో గత సంవత్సరంలో అమ్మవారిని ప్రతిష్టించారు ఈసారి రెండవ సంవత్సరం కూడా అంతె భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించుకున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా పబ్బోజు శోభారాణి, సిస్టర్స్ పాల్గొన్నారు ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ సొంత గ్రామంలో అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొనడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఎప్పుడు ఇలాగే జరుపుకోవాలని, గ్రామ ప్రజలందరూ బాగుండాలని, కలిసికట్టుగా ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.




## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మోటకొండూర్, ఏప్రిల్ 06, ప్రభాత వార్త:**

భారతీయ జనతా పార్టీ 46వ, ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి నాయకులు,కార్యక ర్తలతో కలిసి జెండా ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయి కార్యకర్త నుంచి దేశ ప్రధానిగా ఎదగగల అవకాశాన్ని ఇచ్చిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది మన భారతీయ జనతా పార్టీ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా కార్యవ ర్గ సభ్యులు చిర్ర రవీందర్,తండ కృష్ణ, గాజుల బాలరాజ్, పన్నాల జితేందర్ రెడ్డి,అనంతల పాండు రంగారెడ్డి,మాల్గ అశోక్, సీస సత్యపాల్, సుల్తాన్,మహేందర్,రేగు నాగరాజు,మల్లేష్,సొప్పరి సాయికుమార్,బాల్ద నర్సింలు,నమిలే సందీప్, ముదుగుల కార్తీక్, ఆత్మరాం,ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**మోటకొండూర్, ఏప్రిల్ 06, ప్రభాత వార్త:**

మాటూరు గ్రామంలో ప్రజాపాలన ప్రగతి నివేదికలో కార్యక్రమం భాగంగా గ్రామ సర్పంచ్ జన్నె సిద్ధులు, ఎం ఎల్ హెచ్ పి పార్వతమ్మ , వార్డు సభ్యులతో కలిసి సోమవారం వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జన్నె సిద్దులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉచిత వైద్య శిబిరాలు.పేదలకు ఎంతో మేలు చేస్తాయని, గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలను కోరారు. జీవనశైలిలో మార్పుల వల్ల బి.పి, షుగర్ క్యాన్సర్, వంటి అనేక రకమైన ఎన్. సి.డి వంటి వ్యాధులు వస్తున్నాయని డాక్టర్ సలహా పాటించి మందులు వాడాలని, శారీరక వ్యాయా మము అవసరమని ఎం ఎల్ హెచ్ పి పార్వతమ్మ మాట్లాడుతూ 82 మందికి బీపీ,షుగర్ పరీక్షలు చేసి మందులను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ సాయికుమార్ , వార్డు సభ్యులు.. భాగ్యమ్మ విజయ రమాదేవి, నరసింహులు, పరుశురాములు, వైద్య సిబ్బంది హెచ్ ఈ ఓ స్ నరసింహ, శ్రీనివాస్, సిస్టర్ విజయ రాణి, ఆశా కార్యకర్తలు జయమ్మ ,భార్గవి, సంతోషా, రేణుక,కారోబార్ శ్రీకాంత్,శానిటేషన్ సిబ్బంది సత్తయ్య జంగమ్మ ఎల్లమ్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వాసాలమర్రిలో పుత్ర కామేష్టి యాగం



**తుర్కపల్లి ,ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం పుత్ర కామేష్టి యాగాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ పాండురంగ ఆశ్రమం వేద బ్రాహ్మణులు అప్పల సత్యనారాయణ శర్మ ,కూచి వంశీ కృష్ణ శర్మ వైదిక బృందం ఆధ్వర్యంలో పుత్ర కామేష్టి యాగాన్ని నిర్వహించారు .సంతానం లేని వారికి ఈ యాగం వలన ఫలితం ఉంటుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో అప్పల గోపాల శర్మ, సత్యం పంతులు, పలువురు దంపతులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఎస్ ఆర్ ఎస్ పి నీటిని ఏప్రిల్ నెలాఖరు వరకు విడుదల చేయాలి

**తుంగతుర్తి. ఏప్రిల్ 6. ప్రభాత వాత్తుంగతుర్తి**

రైతాంగం పంటలు కాపాడే విధంగా ఏప్రిల్ నెల చివరి వరకు ఎస్ ఆర్ ఎస్ పి నీటిని విడుదల చేయాలని బిఆర్ఎస్ శ్రేణులు సోమవారం నిరసన తెలియచేస్తూ రాస్తారోకో చేశారు . ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ యాసంగి రైతు భరోసా ఒకేసారి ఇవ్వాలని. రైతుభిమా అమలు చేయాలని డిమాండ్ చేసారు. మండలంలో కాలువ నీళ్ళను బందు చేయడం వలన దాదాపు ఇరవై శాతం పంటలు నిండు పొట్ట దశలో ఎండిపోయి ప్రమాదం ఉందని. రైతాంగం తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ అధికారులకు తెలియ పరచినప్పటికీ కలెక్టర్ సైతం ఇప్పటివరకు స్పందించ లేదని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ ను డిమాండ్ చేశారు.వెంటనే జిల్లాలో ఉన్న నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి నీరు విడుదల చేయాలని డిమాండ్ చేసారు.రైతాంగం సమస్యలను



పట్టించుకోకుండా నిరక్ష ్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో తగిన శాస్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ మండల నాయకులు గుండగాని దుర్గయ్య, గాజుల యాదగిరి ,సర్పంచ్ లు మనోజ్ ,ఎల్లయ్య, కర్ణాకర్,మాజీ ఎంపీటీసీ నరేష్ నాయక్, మాజీ సర్పంచ్ విరోజీ నాయక్, తడకమళ్ళ రవి కుమార్,నాగమల్లు, మహేందర్,భాస్కర్, సైదులు ,క్రాంతి,జాని, ధర్మా నాయక్, తునికి లక్షి ్మ, బిక్షం,సూరయ్య, వీరన్న, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సమస్యల చట్టపర పరిష్కారానికి తక్షణ కృషి

**.సూర్యాపేట, ఏప్రిల్ 06, ప్రభాతవార్త**

:పోలీసు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పి నరసింహ జిల్లా పోలీస్ కార్యాలయం నందు పిర్యాదుదారులతో మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన పిర్యాదుదారుల నుండి పిర్యాదులు స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికై సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తక్షణ ఆదేశాలు, సూచనలు చేసి సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యలపై త్వరితగతిన చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితులకు బరోసా కల్పించాలి అన్నారు.ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలు పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి



ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష ్యమని తెలిపారు.

## ప్రజలు ఆరోగ్యకరమైన జీవనం కోసం సురక్షిత ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి



**సూర్యాపేట,ఏప్రిల్6,ప్రభాతవార్త:**

ప్రజలు ఆరోగ్యకరమైన జీవనం కోసం సురక్షి త ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డా,, పెండెం వెంకటరమణ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా సోమవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ, ఆరోగ్య భద్రతా విభాగం,సూర్యాపేట ఆధ్వర్యంలో వాక్ థాన్ ఆహార భద్రతా ర్యాలీను స్థానిక గాంధీ పార్కు నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డా పెండెం వెంకట రమణ, జెండా ఊపి ప్రారంభించారు. ఇట్టి ర్యాలీ ఆహార భద్రత, ఆరోగ్యమే మహాభాగ్యం వంటి నినాదాలతో కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ బిల్డింగ్ వరకు సాగింది. ర్యాలీ అనంతరం కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ బిల్డింగ్ నందు అవగాహన సమావేశం నిర్వహించటం జరిగినది. ఈ సందర్భముగా జిల్లా ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఆహార భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా పిండెం వెంకట రమణ తెలిపారు. సురక్షి తమైన మరియు పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఆ సురక్షి త ఆహారం వల్ల ఫుడ్ పాయిజనింగ్, డయేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ముఖ్యంగా వేసవి కాలంలో ఆహారం త్వరగా పాడవ్వడం వల్ల జాగ్రత్తలు మరింత అవసరమని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారి నర్సింహారావు, డిప్యూటీ డిఎంహెచ్వో డా జి. చంద్రశేఖర్, కిరాణా మర్చంట్ అసోసియేషన్ అద్యక్షులు అన్నం రామకృష్ణా రెడ్డి, కార్యదర్శి పోల నర్సింహారావు, వి సంజీవ్ రెడ్డి, సత్తెయ్య, మత్స్యగిరి, మోతిలాల్, ఐ జీ కే శర్మ, కృష్ణ మూర్తి, ఉమేశ్ రెడ్డి మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయ అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, ప్రభుత్వ మరియు ప్రైవేటు నర్సింగ్ కళాశాలల విద్యార్థినీలు, పారా మెడికల్ కళాశాలల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమాన్ని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యాపేట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త**

:తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ రాష్ట్రంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడమే లక్ష ్యంగా ఈ నెల 11న నల్గొండలో నిర్వహించనున్న ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమాన్ని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఈ నెల 11న నిర్వహించే ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్టంలో నూతన ఆవిష్కరణలు అంకురాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్న తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ చేపట్టిన ఇన్నోవేషన్ పంచాయితీ కార్యక్రమం ఈ నెల 11న నల్గొండ ఐటి టవర్ లో నిర్వహిస్తున్నట్లు వివరించారు. నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల నుండి ఆవిష్కర్తలను, వ్యవస్థాపకులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని, ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమం అవిష్కర్తలకు అవసరమైన తోడ్పాటును అందించేందుకు ఇన్నోవేషన్ పంచాయితీ ప్రత్యేక వేదికగా నిలుస్తుందన్నారు.ు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా పరిషత్ సీఈవో శిరీష, రెవెన్యూ డివిజన్ అధికారి వేణు మాధవరావు, సిపిఓ కిషన్, సిఎఫ్ఓ సతీష్, ఈడియం అమిద్, స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ప్రణయ్ తదితరులు అధికారులు పాల్గొన్నారు

## నియమాలు తప్పక పాటించాలి తహసిల్దార్ శ్రీనివాసరావు

**నూతనకల్... ఏప్రిల్ 06 ప్రభాతవార్త..**

. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని తాసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు సోమవారం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో వివో ఏ లకు పిఏసిఎస్ సిబ్బందికి సమావేశం నిర్వహించి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మోలిక సదుపాయాలు కల్పించాలని కోరారు రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వం కల్పించే మద్దతు ధర మద్దతు ధర పొందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత ఏపిఎం వెంకట్ రెడ్డి వీవోఏలు పి ఎస్ ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు






## బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**తుంగతుర్తి. ఏప్రిల్ 6. ప్రభాతవార్త**



బిజెపి బలపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్ రావు అన్నారు . సోమవారం మండల కేంద్రంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.రానున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి , గెలుపు కొరకు ప్రతీ కార్యకర్త కష్ట పడి పార్టీ ని అధికారం లోకి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ మల్లెపాక సాయిబాబా , ఉప సర్పంచ్ శ్రీనివాస్ , మాజీ ఎంపీటీసీ ఉప్పుల లింగయ్య , మాజీ సర్పంచులు అంబటి రమేష్, గ్నడ్డ ఉప్పలయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు ఎ నగందుల రామచంద్రు, పెండం యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి సంకృనాయక్, వెంకన్న,బండి నవీన్,సందీప్, శ్రీశైలం, సాయి కృష్ణ, రఫిక్, రవి , గణేష్, శ్యామ్, గుంజ విజయ్,మహేష్,లింగన్న,నరేందర్, వెంకన్న,సంజయ్ మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు ,బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, మండల సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## వేసవిని దృష్టిలో పెట్టుకుని బోరింగుల పునరుద్ధరణ

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 06 (ప్రభాతవార్త):**



వేసవికాలంలో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యగా జాజిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఖరాబు అయిన, నిరుపయోగంగా ఉన్న చేతి పంపులను గుర్తించి సర్పంచ్ బింగి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సోమవారం మరమ్మతులు చేపట్టారు. అవసరమైన చోట్ల రిపేర్లు చేయడంతో పాటు కొన్ని ప్రాంతాల్లో కొత్త చేతి పంపులను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా శ్రీ లక్షి ్మ నర్సింహాస్వామి ఆలయం వద్ద నూతన చేతి పంపును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ బింగి కృష్ణమూర్తి మాట్లాడుతూ గత రెండేళ్లుగా బోరింగులు పట్టించుకోకపోవడంతో అవి పనికిరాక ప్రజలు నీటి కొరతతో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఈ వేసవిలో సమస్యలు తలెత్తకుండా ముందుగానే చర్యలు తీసుకుని అవసరమైన చోట కొత్త బోరింగులు ఏర్పాటు చేయడం, పాతవాటిని మరమ్మతు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అశోక్, వార్డు సభ్యులు కీర్తి విజయ, బొల్లం సైదులు, మహేశ్వరి సందీప్, గ్రామస్తులు సుతారాపు పిచ్చయ్య, కుంభం సత్తయ్య, చల్లా సత్యనారాయణ, సందీప్, నరేష్, మహేష్, సైదులు, పంచాయతీ సిబ్బంది రామ్మూర్తి, సతీష్, బీముడు, యల్లయ్య, శ్రీరాములు, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నూతనకల్..ఏప్రిల్ 06 ప్రభాతవార్త.**

బిజెపి ప్రభుత్వ పాలనలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాపా రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బిజెపి జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవినీతి రహిత పాలనను అందిస్తుందని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్టంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మద్ది సంజీవరెడ్డి మారగాని ముత్తయ్య మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాతంగి వెంకన్న జక్కుల ఉప్పలయ్య బత్తిని లక్ష ్మయ్య బూడిద మురళి కప్పల సత్యం తదితరులు ఉన్నారు




## న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

చౌటుప్పల్, ఏప్రిల్ 6 ( ప్రభాతవార్త):.

సమస్యల పరిష్కారం కోసం శక్తివంతంగా లేకుండా కృషి చేస్తానని చౌటుప్పల్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు తాడూరు పరమేష్ తెలిపారు. చౌటుప్పల్ కోర్ట్ బార్ అసోసియేషన్ హాలులో సోమవారం నూతనంగా ఏర్పడిన కమిటీ అధ్యక్షులు తాడూరి పరమేష్ ఆధ్వర్యంలో మొదటి సర్వసభ్య సమావేశం (జనరల్ బాడీ మీటింగ్ ) జరిగినది. ఈ సమావేశంలో నూతన అధ్యక్షులు తాడూరు పరమేష్ మాట్లాడుతూ అడ్వకేట్స్ కొరకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని, చౌటుప్పల్ పట్టణం లో అదనపు న్యాయస్థానం కొరకు, ఉన్న న్యాయస్థానానికి పర్మనెంట్ మెజిస్ట్రేట్ కావాలని, కోర్టు సముదాయముల భవనము ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని, చౌటుప్పల్, పోచంపల్లి, నారాయణపూర్, మండలాలలో ఉన్న కక్షి దారులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూస్తానని తెలిపారు. చౌటుప్పల్ బార్ అసోసియేషన్ కి ఎలక్షన్ ఆఫీసర్ లుగా నియమితులైన సిహెచ్ రాధాకృష్ణన్, కానుగుల వెంకటయ్య లపై తప్పుడు ప్రచారం చేస్తు, చౌటుప్పల్ బార్ అసోసియేషన్ పరువు తీస్తున్న వాకిటి నరసింహా రెడ్డి పై చట్టపరమైన చర్యలు




తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నలుగురు సభ్యుల తో కమిటీ ఏర్పాటు చేస్తూ నిజనిర్ధారణ చేసి నూతన కమిటీకి రిపోర్ట్ ఇవ్వాల్సిందిగా నూతన కమిటీ తీర్మానం చేసినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పిట్టల బిక్షమయ్య , జనరల్ సెక్రెటరి పడమటి మహిపాల్ రెడ్డి, జాయింట్ సెక్రెటరి మక్కల నరసింహాగౌడ్, లైబ్రరీ సెక్రెటరి నర్రీ స్వామి, క్రీడల సెక్రెటరి దేశ బోయిన శ్రీశైలం, లేడీ రిప్రజెంటేటివ్ నకిరెకంటి జ్యోతి, బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మహమ్మద్ ఖయ్యూ పాషా, పిల్లలమర్రి కిరణ్, మాజీ అధ్యక్షులు బాల్యం వెంకటాచలం, ఊడుగు శ్రీనివాస్ గౌడ్, ఎలమోని శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్, రాపోలు వేణు, జెల్ల రమేష్, జక్కర్తి శేఖర్, పాల పరమేష్, రిక్కల సుధాకర్ రెడ్డి, బడుగు శ్రీకాంత్, కట్టెల లింగస్వామి, ఎస్సార్ బిక్షపతి, జంగయ్య, శ్రీశైలం, రవీందర్, పిట్టల భరత్, అన్నమోని నాగరాజు, సుర్వి విజయ్, రాఘవేందర్, మల్లికార్జున్, మేడి సత్యనారాయణ లు పాల్గొన్నారు

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి.



త్రిపురారం, మార్చి 6. ప్రభాతవార్త:.

పంచాయతీ పాలకమండళ్ల లో సభ్యులైన వార్డ్ సభ్యులు ప్రజలు తమకు ఇచ్చిన అవకాశాన్ని అధికారం గా భావించకుండా ని స్వార్థ ప్రజా సేవగా భావించి ప్రజా భాగస్వామ్యంతో పారదర్శకమైన పాలనతో పాటు గ్రామ సమగ్ర అభివృద్ధిలో పాలుపంచుకొని ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు పంచాయతీరాజ్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీలకు చెందినవార్డు సభ్యుల రెండవ విడతశిక్షణా కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక రైతు వేదికలో ఐదు రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు ప్రజా సమస్యలను గుర్తించి చేందుకు వార్డులను తరచూ సందర్శించి ప్రజలతో మమేకమై కనీస మౌలిక వసతుల కల్పనలో భాగంగా గ్రామపంచాయతీ, గ్రామ సభల ఎజెండాలో సమస్యలను పేర్కొని నిధుల లభ్యతను బట్టి జవాబు దారితనంతో తీర్మానాలు చేసి వాటి అమలు చేయాలన్నారు. శిక్షకులు వల్లాల శివ, లింగం రాధిక, ఒంటెద్దు హరిత పంచాయతీరాజ్ చట్టం 2018 లోని పలు అంశాలపై వారికి అవగాహన కల్పించారు. వార్డు సభ్యులుగా తమ పనితనాన్ని ప్రజలు గుర్తించేలా ప్రజోపకార పనులు చేయడంతోపాటు దాని ప్రాతిపదికనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు న్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## చౌటుప్పల్ లో రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి

చౌటుప్పల్, ఏప్రిల్ 6. ప్రభాతవార్త:.

చౌటుప్పల్ మున్సిపాలిటీలో చేస్తున్న రోడ్డు పనులు నత్తనడకన నడుస్తుండడం వల్ల చౌటుప్పల్ వ్యాపారస్తులు, ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఎమ్మెల్సీ నెలికంటి సత్యం అన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని రోడ్డు పై ఓవర్ పనులను స్థానిక సిపిఐ నాయకులతో కలిసి బస్టాండ్ ముందు పరిశీలించారు ఈ సందర్భంగా అధికారులతో ఫోన్లో మాట్లాడి పనులు త్వరగా అయ్యేవిధంగా చూడాలని కోరారు. రోడ్డు పనులు జాప్యం కావడం వల్ల ప్రయాణికులు ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మున్సిపాలిటీలోని వ్యాపారస్తులు ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు ఈ రోడ్డు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పూర్తిచేసే విధంగా



మాట్లాడుతానన్నారు అయన వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, నాయకులు ఉడత రామలింగం, కొండూరు వెంకటేష్, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్, దాసరి మనోహర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

నూతనకల్... ఏప్రిల్ 06 ప్రభాతవార్త

... నూతనకల్ మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం తాసిల్దార్ శ్రీనివాసరావుకు బిజెపి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా బిజెపి పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్ మాట్లాడుతూ మొక్కజొన్న పంట మండలంలో రైతులు ఎక్కువ సాగు చేశారని దూరప్రాంతాలకు వెళ్లి రైతులు అమ్ముకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు స్పందించి వెంటనే మండల కేంద్రంలో



మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వారిని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## పేకాట రాయుళ్ల అరెస్ట్

త్రిపురారం,ఏప్రిల్ 6. ప్రభాతవార్త:.

మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామ శివారులో గల అంకాలమ్మ కుంట వద్ద కొందరు పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారంతో పోలీసులు సోమవారం ఘటన స్థలానికి చేరుకొని పేకాట శిబిరం పై దాడి నిర్వహించినట్లు ఎస్ఐ కైగూ రి నరేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన ఏడుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా పోలీసులు జరిపిన దాడిలో కామెల్ల లక్ష్మణ్, గో గుల చందన్, పల్లపు శ్రీను లు పట్టుబడగా దోరేపల్లి శేఖర్, రెమడాల దుర్గయ్య, రెమడాల మహేందర్, నర్సింగ్ విజయ్ లు పరారైనట్లు తెలిపారు. పట్టుబడిన వ్యక్తులు నుండి 600 రూపాయల నగదు, రెండు ద్విచక్ర వాహనాలు, మూడు చరవాణి లతోపాటు 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## అర్వపల్లి పీహెచ్‌సీలో నిక్షయ శివిర్ క్యాంపు నిర్వహణ

జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 06 (ప్రభాతవార్త)



:అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో సోమవారం నిక్షయ శివిర్ ప్రత్యేక క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. బి. నగేష్ టిబి వ్యాధి లక్షణాలు, వ్యాధి వ్యాప్తి విధానం, నివారణ చర్యలు, చికిత్స పద్ధతులపై అవగాహన కల్పించారు. అలాగే టిబి బాధితులు ఇతరులకు వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో 60 సంవత్సరాల పైబడిన వారు, మధుమేహం ఉన్నవారు, టిబి లక్షణాలు ఉన్నవారు, గతంలో టిబి బారిన పడ్డవారు, అలాగే మద్యపానం, ధూమపానం అలవాటు ఉండి బరువు తక్కువగా ఉన్న వారిలో 20 మందిని గుర్తించి వారి నుండి తేమడ నమూనాలు సేకరించి సిబినాట్ ల్యాబ్‌కు పంపించారు. తేమడ పరీక్షలో టిబి నిర్ధారణ అయిన వారికి ఆరు నెలల పాటు ప్రభుత్వం ఉచితంగా మందులు అందిస్తుందని డా. నగేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబి నోడల్ పర్సన్ కుంభం వీరయ్య, హెల్త్ అసిస్టెంట్ జ్యోతి, ఆశ కార్యకర్త శైలజ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డివైడర్ నీ ఢీ కొట్టి వ్యక్తి మృతి.

సూర్యాపేట, ఏప్రిల్ 06, ప్రభాతవార్త:

డివైడర్ ను ఢీ కొట్టి వ్యక్తి మృతి చెందిన సంఘటన పట్టణంలో, చోటు చేసుకుంది. స్థానికులు , పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, సోమవారం సుమారు రాత్రి 01:00 గంటల సమయమున పట్టణములోని డి మార్ట్ వద్ద విడెం వినయ్ కుమార్ తండ్రి ఉపేందర్ , వయసు: 32 సం,,రాలు ,నివాసం చర్చి కాంపౌండ్ , అను అతను ఇందిరమ్మ కాలనీ లో గల వాళ్ళు నిర్మిస్తున్న ఇంటి వద్ద నుండి తిరిగి చర్చి కాంపౌండ్ లోని ఇంటికి వెళ్తున్న సమయం లో పట్టణములోని డి మార్ట్ వద్దకు చేరుకోగానే ఎదురుగా వచ్చిన కుక్కను తప్పించబోయి బైక్ అదుపుతప్పి ,డివైడర్ ను ఢీ కోటగా తలకి బలమైన రక్త గాయమై చనిపోయినాడు. అని తెలిపారు.అతని తండ్రి ఉపేందర్ ఇచ్చిన, ఫిర్యాదు మేరకు ఎస్సై వి.వెంకన్న కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు, తెలిపారు

## ఆన్లైన్ ఫీజు మాత్రమే మీ సేవ వారికీ చెల్లించవలెను.

సూర్యాపేట , ఏప్రిల్ 06, ప్రభాతవార్త :

జనన , మరణ సర్టిఫికెట్ ల విషయంలో మీ సేవ సెంటర్ వారు అధిక మొత్తం లో ఫీజు వసూలు చేయుచున్నారు అని మున్సిపాలిటీ కమిషనర్ దృష్టికి వొచ్చినది.కావున జనన మరణ ధ్రువీకరణ పత్రాలు కార్యాలయంలో రికార్డు లో నమోదు అయ్యి ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి వున్నవి మాత్రమే జారీ చేయబడును..జనన మరణసర్టి ఫికెట్స్ ఆన్లైన్ ఫీజు మాత్రమే మీ సేవ వారికీ చెల్లించవలెను.అధిక మొత్తంలో మీ సేవ సెంటర్ వారు ఫీజు అడిగినచో లిఖిత పూర్వకంగా మున్సిపల్ కమీషనర్ కు ఫిర్యాదు చేసినచో శ్రీయుత జిల్లా కలెక్టర్.దృష్టికి తీసుకొని పోయి సంబంధిత మీ సేవ సెంటర్ పై తగుచర్యలుతీసుకో బడును.అని,కమీషనర్ ఒక ప్రకటన తెలిపారు.

## బూరుగు రాజయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

పెద్దవూర ఏప్రిల్ 6 ప్రభాతవార్త



చలకుర్తి గ్రామంలో ప్రమాద వశాత్తు చేతి వెళ్ళు కోల్పోయిన చలకుర్తి గ్రామ వార్డ్ మెంబర్ బురుగు రాజయ్యని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. వారికి మనో ధైర్యాన్ని నింపడంతో పాటు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తువ్వ ములపల్లి చంద్రశేఖర్ రెడ్డి, గగినపల్లి సాంబా రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి కూలర్ బహుకరణ

నేరేడుచర్ల ఏప్రిల్ 6 ప్రభాతవార్త




నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని చింతబండ అంగన్వాడి కేంద్రం లోని విద్యార్థులు వేసవి తాపానికి గురి కాకుండా 14వ వార్డు కౌన్సిలర్ సరికొప్పుల విజయలక్ష్మి నాగేశ్వరరావు ల కూతురు చైత్ర పుట్టినరోజు సందర్భంగా సోమవారం కూలర్ ను బహూకరించారు, అంగన్వాడీ కేంద్రంలోని పిల్లందరికీ ఆటబొమ్మలు ఇచ్చి, కేక్ కటింగ్ చేయించి, పిల్లందరికీ బిర్యాని పంపిణీ చేశారు,జనసేన పార్టీ తొలి కౌన్సిలర్ గా విజయాన్నీ అందించిన ఈ వార్డ్ ప్రజలకి ఎప్పటికీ రుణపడి ఉంటామని, ఈ అంగన్వాడీ కేంద్రానికీ ఎల్లపుడు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా అన్నారు, చిన్నపిల్లలకి, బాలింతలకి , గర్భిణి స్రీ లకి పౌష్టికా హారం క్రమం తప్పకుండా అందించాలని సిబ్బందిని కోరారు, ఈ కార్య క్రమంలో కొమ్మరాజు శ్రీను,తమ్మన బోయిన సైదులు,అంగన్వాడీ సూప ర్వైజర్ నక్కా రాజ్య లక్ష్మి,అంగన్వాడీ టీచర్ గుడి పాటి జయమ్మ, ఆశ వర్కర్ బిపాషా, ఆర్పీ చంద్రకళ, విద్యార్థులు, బాలింతలు, గర్భిణి స్త్రీ లు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే మద్దతు ధర

మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి



**నేరేడుచర్లఏప్రిల్ 6 ప్రభాతవార్త** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల లో రైతులకు మద్దతు ధర లభిస్తుందనిమున్సిపల్ చైర్మన్ కొణతం వెంకటరెడ్డి, పెంచికల్ దిన్న సహకార సంఘం ఇన్ చార్జి నారాయణ స్వామి అన్నారు. సోమవారం నేరేడుచర్ల సహకార సంఘం ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డ్ లో,మండలంలోని పెంచికల్ దిన్న గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వేరువేరుగా ప్రారంభించి న సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు సరైన తూకము ధర లభిస్తుందని, నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం నిర్దేశించిన ధరలను రైతులు పొందవచ్చని అన్నారు,ఏగ్రేడ్ ధాన్యానికి 2389 రూపాయలు, సాధారణ రకంకు 2369 రూపాయలుచెల్లిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం ఆరబోసి తేమ లేకుడా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మీ నర్సింహరావు, తహసీల్దార్ సురిగి సైదులు, మండల వ్యవసాయ అధికారిజావిద్, వ్యవసాయ విస్తరణ అధికారులు నిర్మల, సంధ్య సహకార సంఘం ముఖ్య కార్యనిర్వహణ అధికారులు శ్రీనివాస్, గుండు వెంకన్న, నాయకులు వల్లంశెట్ల లచ్చయ్య, సుంకర శ్రీరామ్మూర్తి, కర్నాటి మురళి, అరిబండి ప్రసాదరావు, శ్రీధర్, సుధాకర్, వెంకటేశ్వరరావు, యల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

## యమ్.ఇ.ఓ.గా షేక్ ఫాతీమాబేగం

మేళ్ళచెరువు ఏప్రిల్ 6 ప్రభాతవార్త:

మండలములోని రేవూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఫాతిమాబేగంను సోమవారం మేళ్ళచెర్వు మండల విద్యాధికారిగా నియామకము చేస్తున్నట్లు జిల్లా విద్యాధికారి ఆశోక్ చేతులమీదుగా నియామకపత్రాన్ని ఫాతిమాబేగంకు అందచేసారు.



## గ్రామాలను అభివృద్ధి చేయటమే ప్రధాన బాధ్యత

మేళ్ళచెరువు ఏప్రిల్ 06 ప్రభాతవార్త:



స్థానిక మండల పరిషత్ కార్యాలయములో సోమవారం మొదటి విడత 8 గ్రామాలకు చెందిన వార్డు సభ్యులకు శిక్షణాసదస్సు కార్యక్రమాలను యం.పి.డి.ఓ. ఖాజాఅజర్అలీ ప్రారంభించారు. ఈ సంధర్భముగా యం.పి.డి.ఓ. మాట్లాడుతూ గ్రామాలని అభివృద్ధిచేయటం ప్రజలకు సౌకర్యాలు కల్పించటం, ప్రజలకు అందుబాటులో ఉండటం వార్డుసభ్యుల బాధ్యత అని అన్నారు. 5రోజుల శిక్షణా సదస్సులో వార్డుసభ్యులు తప్పనిసరిగా శ్రద్ధగా పాల్గొని ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలు, ర్డుసభ్యుల విధులు, భాద్యతలు తెలుసుకోవాలని కోరారు. ఈ సదస్సులో శిక్షణా అధికారులు యాకోబ్రెడ్డి, మహేశ్, రమేశ్, వెంకన్న, కార్యాలయాదికారులు, అబ్దుల్ సుభాని, గోపిశెట్టి చంద్రకళ, కుడుముల జగదీశ్కుమార్, రహిమాన్, లతీఫ్, చక్రవర్తి, కార్యదర్శులు, మహ్మద్ అబ్దుల్ ఫరీద్, పవన్కుమార్, మోసిన్, వీరబాబు, సునీత, రశీదు, రామకృష్ణ, గురవారెడ్డితో పాటు 8గ్రామపంచాయితీ వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## నవీన్ పై దాడిచేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

మేళ్ళచెరువు ఏప్రిల్ 06 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన మేళ్ళచెరువులో 4వ తేదీ రాత్రి 10గంటల సమయములో దాబా హోటల్ సమీపాన బత్తుల నవీన్ పైదాడిచేసి తన మోటార్ సైకిల్ను, సెల్ఫోన్ను దోచుకున్న నేరస్తుడు చంద్రమళ్ళ శ్రీకాంత్ను




సోమవారం అదుపులోకి తీసుకున్నామని యస్.ఐ పరమేశ్ తెలిపారు. నవీన్ వద్దనుంచి దోచుకున్న ద్విచక్రవాహనమును, సెల్ఫోన్ను స్వాధీనపరుచుకున్నా మని తెలిపారు. శ్రీకాంత్పై గతములో అనేక నేరాలపై 7కేసులు ఉన్నాయని వివరించారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

మేళ్ళచెరువు ఏప్రిల్ 6 ప్రభాతవార్త:



మండల కేంద్రమైన మేళ్ళచెరువులో సోమవారం మండల బిజెపి శాఖ ఆధ్వర్యములో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. బిజెపి జెండాను ఆవిష్కరించి బిజెపి పాలనలో ప్రధానమంత్రి మోడీ సారధ్యంలో దేశ అభివృద్ధి గురించి సుదీర్ఘముగా వివరించారు. ఈ కార్యక్రమాలలో గుండెబోయిన వీరబాబు, జనార్ధన్, తుమ్మల శ్రీనివాస్, పసుపులేటి రామారావు, కీత శ్రీనివాస్, గంగినేని రామకృష్ణ, గురుస్వామి, సైదయ్య, నాగిరెడ్డి, వెంకన్న వీరయ్య, సైదులు తో పాటు అధికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామస్వామి కుటుంబానికి అండగా తోటి ట్రాక్టర్ ఓనర్స్

చిట్యాల రూరల్, ఏప్రిల్ 06, ప్రభాతవార్త :

అనారోగ్యంతో మృతి చెందిన ఓట్రాక్టర్ ఓనర్ కుటుంబానికి ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు మేమున్నామంటూ..ఆర్థిక భరోసానిచ్చి అండగా నిలిచారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన ట్రాక్టర్ ఓనర్ ఒర్సు రామస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా



విషయం తెలుసుకున్న వెలిమినేడు ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు తోటి ఓనర్లంతా కలిసి సోమవారం మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు శోకంలో ఉన్న ఆకుటుంబానికి అసోసియేషన్ సభ్యులు ఒక్కటై, తమ వంతు సహకారంగా రూ.లక్ష నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సభ్యుల కష్టసుఖాల్లో యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు బుట్టి పురుషోత్తం, ఉపాధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి బద్దం మల్లేష్, సభ్యులు కాటం సత్తయ్య, జి. చంద్రయ్య, గోలి గణేష్, అరూరి లింగస్వామి, అరూరి జానయ్య, పి. కొండల్, కె. భాస్కర్ రెడ్డి, వి. రాములు, ఎం. ఐలయ్య, వి. వెంకటేష్, అంతటి సురేష్, ఆర్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కట్టంగూర్‌లో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**కట్టంగూర్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త,** భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం కట్టంగూరు మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు నీలం నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్, రాష్ట్ర నాయకులు గోలిప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు చేరుకు నాగరాజు, జడిగల వీరస్వామి, సీనియర్ నాయకులు కోమటి నరసింహ, బొడ్డుపల్లి ఆంజనేయులు, ఒరుగంటి హరిబాబు, పాదూరి వెంకటరెడ్డి, ముడుసు బిక్షపతి, వార్డు మెంబర్ గున్నాల నాగరాజు, బూతు అధ్యక్షులు బొడ్డుపల్లి కోటేష్ పాలోజు జలంధర్ చారి, పబ్బు వినయ్, అంతటి రాజు, యూతు నాయకులు పబ్బు ప్రశాంత్, నాగేందర్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**పాలకీడు ఏప్రిల్, 6, ప్రభాతవార్త** సందర్భంగా జెండా ఎగురవేసిన నరి నాయక్ పాలకీడు మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నరి నాయక్ జెండా ఎగురవేసి అనంతరం ఆయన మాట్లాడుతూ దేశసేవయే ధ్యేయంగా భారతదేశ జాతి గౌరవాన్ని కాపాడే సంకల్పంతో ఎందరో మహానీయులను దేశానికి అందించిన ప్రపంచంలో అతిపెద్ద రాజకీయ పార్టీ భారతీయ జనతా అని ఇన్చార్జి కొప్పు లక్ష్మీనారాయణ జిల్లా కౌన్సిల్ మెంబర్ విజయభాస్కర్ రెడ్డి మాజీ కార్యవర్గ సభ్యులు కొత్తూరు వెంకటేశ్వర్లు మండల సీనియర్ బిజెపి నాయకులు కాటూరి శేషగిరిరావు మండల ప్రధాన కార్యదర్శి మంద చిన్న లాజర్ పాలక వీడు గ్రామ 3,వ వార్డు నెంబరు కొండా శ్రీను మండల పార్టీ కార్యదర్శి మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొని పార్టీ 46,వ ఆవిర్భావం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. నేరేడుచర్ల నియోజకవర్గం అయితే నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికి నోచుకుంటారని రాబోయే కాలంలో బిజెపి తెలంగాణ లో జెండా ఎగుర వేస్తుందని ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రమావత్ నరీ నాయక్ తెలిపారు.



# ప్రజావాణి పిర్యాదుల పై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలి

**సూర్యాపేట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త**

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు నిరక్ష      య్లం చేయకుండా పరిష్కరించాలని, నిరక్ష      య్లం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర స్థాయి గ్రీవిన్స్ లకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు దరఖాస్తు లను పరిష్కరించాలని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా కలెక్టరేట్ లోని ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే ప్రతి కార్యాలయంలోని ఫైల్స్ అన్ని సక్రమంగా ఉంచుకోవాలని ప్రతి కార్యాలయ సిబ్బంది అటెండెన్స్ తప్పనిసరిగా ఫేస్ రికగ్నేషన్ యాప్ లో నమోదు చేయాలని, కలెక్టరేట్ లోని ప్రతి కార్యాలయంలో ఫైల్స్ సరిగా లేకపోయినా, శుభ్రంగా ఉండని కార్యాలయాల పై చర్యలు తీసుకోవడం



జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 28 దరఖాస్తులు, మున్సిపాలిటీ 6, డిఆర్డిఏ 4, డిపిఓ 4, మిగిలిన 20 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 58 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్బంగా అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కే సీతారామా రావు, సీఈఓ జడ్పీ శిరీష ఆర్డీవో వేణు మాధవరావు, ఇతర జిల్లా అధికారులు, తదితరులు హాజరైనారు

# వరికి మద్దతు ధర చెల్లించాలి



**మిర్యాలగూడ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

రైతులు రైస్ మిల్లులకు తెచ్చిన వరి ధాన్యానికి మిల్లర్లు మద్దతు ధర అందించాలని జిల్లా కలెక్టర్ బీ.చంద్రశేఖర్ రైస్ మిల్లు ఓనర్లను ఆదేశించారు. సోమవారం మిర్యాలగూడలోని మహాతేజ రైస్ మిల్లును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి గన్ని బ్యాగులు, బియ్యం నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే దిగుమతి చేసుకోవాలని, రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిల్లర్లు అందరూ ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని కోరారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి రెండు లేదా మూడు రైస్ మిల్లులను అనుసంధానం చేయాలన్నారు. ఈ సీజన్ ముగిసే వరకు మిల్లర్లు అధికారులు సమన్వయతో ధ్యాన్య కొనుగోలుపూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, డిఎం రామ్ పతినాయక్, రైస్ మిల్లర్స్ బండారు కుశలయ్య, గౌరు శ్రీనివాస్, శ్రీరామ్, బోగవెల్లి వెంకటరమణ చౌదరి (బాబి) తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా భరోసా కేంద్రం

**భువనగిరి రూరల్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త):**

రాష్ట్రంలో ప్రజలకు భద్రతతో కూడిన భరోసా కల్పించేందుకు భరోసా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని డిజిపి శివధర్ రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాన్ని సోమవారం ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ కేంద్రం ప్రారంభంతో జిల్లాలో బాధితులకు ఒకే చోట సేవలు అందించే వ్యవస్థ అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి డిజిపి శివధర్ రెడ్డి తో పాటు అడిషనల్ డీజీపీలు మహేష్ భగవత్, చారు సిన్హా, డిఎస్ చౌహన్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా ఎస్పీ అక్షాన్స్ యాదవ్ పూల బోకేతో అతిథులను స్వాగతించారు. అనంతరం అధికారులు కలిసి భరోసా కేంద్రాన్ని ప్రారంభించి, అక్కడి సదుపాయాలను సమీక్షి      ంచారు. భరోసా కేంద్రంలో బాధితులకు అందించే సేవలను అధికారులు వివరిస్తూ, ప్రత్యేకంగా మహిళలు, చిన్నారులు ఎదుర్కొనే పోక్సో కేసులు, లైంగిక వేధింపులు, గృహహింస వంటి అంశాలపై సమగ్ర సహాయం అందించేందుకు ఈ కేంద్రం పనిచేస్తుందని తెలిపారు. బాధితులు పోలీస్ స్టేషన్‌లకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, సౌకర్యవంతమైన, భద్రతతో కూడిన వాతావరణంలో తమ సమస్యలను చెప్పుకునేలా ఈ కేంద్రాన్ని రూపొందించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ, భరోసా కేంద్రాలు కేవలం ఫిర్యాదులు స్వీకరించే కేంద్రాలు మాత్రమే కాకుండా, బాధితులకు మానసిక ధైర్యం నింపే వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. సైకాలజిస్టులు, కౌన్సిలర్లు, న్యాయ సలహాదారులు కలిసి బాధితులకు అవసరమైన సహాయం అందిస్తూ సమస్యల మూలాలను గుర్తించి పరిష్కారం



చూపిస్తారని చెప్పారు. కేసుల విచారణలో వేగం పెంచి, బాధితులకు న్యాయం త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 35 భరోసా కేంద్రాలు పనిచేస్తున్నాయని, ప్రతి జిల్లాలో ఈ విధమైన కేంద్రాలను బలోపేతం చేస్తూ ప్రజలకు సులభంగా చేరువయ్యే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తూ ప్రజల్లో నమ్మకం పెంచడమే ప్రధాన లక్ష      ్యమని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, భరోసా కేంద్రం ద్వారా బాధితులకు సమగ్ర సేవలు అందించడం ద్వారా సమాజంలో న్యాయం, భద్రత పట్ల నమ్మకం పెరుగుతుందని తెలిపారు. జిల్లాలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ కేంద్రాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ, ఏఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది, భరోసా కేంద్రం సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అధికారులు కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# మల్లికార్జున దేవస్థానంలో ప్రత్యేక పూజలు





**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. పవిత్ర క్షేత్రమైన శ్రీశైలం చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు సాదర స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి గర్భగుడిలో ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేయగా, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం, అర్చనలు చేయించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దర్శనానంతరం ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఎమ్మెల్యేకు ప్రత్యేక ఆశీర్వచనం అందజేశారు. ఆలయ మర్యాదల ప్రకారం తీర్థప్రసాదాలతో పాటు లడ్డు ప్రసాదాన్ని ఆలయ అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షి      ంచారు. అలాగే రాష్ట్రంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం కావాలని, అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగాలని స్వామివారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఆయనతో పాటు పలువురు అనుచరులు, పార్టీ నాయకులు, భక్తులు కూడా దర్శనంలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ నెలకొనగా, అధికారులు దర్శన ఏర్పాట్లు సక్రమంగా నిర్వహించారు

# సమస్యలు వింటూ.. భరోసానిస్తూ

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవాం**

్త : ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, వాటికి తక్షణ పరిష్కారం కల్పించే దిశగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు ఏ ఒక్కటీ పెండింగ్‌లో ఉండకుండా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిరక్ష      య్లం సహించబోమని స్పష్టం చేశారు. ఈ రోజు మొత్తం 57 అర్జీలు అందగా, వాటిలో రెవెన్యూ శాఖకు 35, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖకు 8, ఉపాధి కల్పనకు 2, మున్సిపాలిటీకి 2, పంచాయతీ శాఖకు 2 అర్జీలు వచ్చాయి. అలాగే విద్య, ఆర్ !! బి, ఇరిగేషన్, దేవాదాయ,



ఆర్‌టీసీ, చేనేత, నేషనల్ హైవే, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శాఖలకు ఒక్కటి చొప్పున అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ప్రజల సమస్యలను సమయానికి పరిష్కరించడం అధికారుల ప్రాధాన్యత కావాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జెడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి టి.నాగిరెడ్డి తదితర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు

# నల్గొండలో ఆవిష్కర్తలకు అరుదైన అవకాశం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

: జిల్లాలోని యువ ఆవిష్కర్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం మరో మంచి అవకాశాన్ని కల్పిస్తోంది. తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమాన్ని ఈ నెల 11వ తేదీన నల్గొండలో నిర్వహించనున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన ఆవిష్కర్తలు, స్టార్టప్ వ్యవస్థాపకులు, వ్యాపార ఆలోచనలు కలిగిన యువత ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అధికారులు పిలుపునిచ్చారు. ఏప్రిల్ 11న ఉదయం 10 గంటలకు నల్గొండలోని ఐటీ టవర్‌లో కార్యక్రమం ప్రారంభం కానుంది. ఆవిష్కరణలకు మార్గదర్శకత్వం, వనరులు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్న గ్రామీణ, పట్టణ యువతకు ఈ కార్యక్రమం దిశానిర్దేశం చేయనుంది. నిపుణులతో నేరుగా మాట్లాడే అవకాశం కల్పిస్తూ, వ్యాపార ఆలోచనలపై స్పష్టత, ఆవిష్కరణల ధ్రువీకరణ, నమూనాల అభివృద్ధి, వ్యాపార విస్తరణ వంటి అంశాలపై ప్రత్యక్ష సలహాలు అందించనున్నారు. అదేవిధంగా, ప్రభుత్వ పథకాలు, ఇంక్యుబేషన్ కేంద్రాల సహాయం పొందేందుకు అవసరమైన అనుసంధానాలను కూడా ఈ వేదిక ద్వారా కల్పించనున్నారు. రాష్ట్ర రాజధాని బయట ఉన్న ఆవిష్కర్తలకు సమాన అవకాశాలు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష      ్యంగా అధికారులు తెలిపారు. రాష్ట్రంలో ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ సమగ్ర వాతావరణాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ కార్యక్రమం అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ఆలోచనలను విజయవంతమైన వ్యాపారాలుగా మార్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొనాలనుకునే వారు విడుదల చేసిన క్యూఆర్ కోడ్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

## రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

పెద్దవూర ఏప్రిల్ 6 ప్రభాతవార్త



రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. పిఏసిఎస్ పెద్దవూర సంఘ ఆధ్వర్యంలో దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రం ను హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, డి సి ఓ అఫీషియల్ పిఐసి వి. లక్షి ్మ గ్రామ సర్పంచ్ ఐతగొని వెంకటయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి ఏవో సత్యనారాయణ, ఏఈఓ, సైదులు పిఎసిఎస్ సెక్రటరీ వద్దిరెడ్డి వెంకట్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్లు ఊర వెంకన్న లక్ష ్మయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు కిలారి మురళి గ్రామ పెద్దలు, రైతులు, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలి

రామన్నపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి గత లోపాలను సరిదిద్దుకొని రైతాంగానికి నష్టం వాటిల్లకుండా చూడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో సోమవారం జరిగిన రైతు సంఘం మండల మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రబి సీజన్ వరి కోతలు ప్రారంభమై 15 రోజులు గడుస్తున్నదని, ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రాశులు పోసి నిండిపోతున్నాయని, ధాన్యం కొనుగోలు ప్రారంభించకపోవడంతో గతంలో మాదిరిగా అకాల వర్షాల మూలంగా ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. వెంటనే కొనుగోళ్లు ప్రారంభిస్తే ఎలాంటి ఇబ్బంది జరగకుండా త్వరగా కొనుగోలు చేస్తే రైతులకు ఉపయోగం జరుగుతుందని, దీనికోసం అధికార యంత్రాంగం చొరవ చూపాలని అన్నారు రైతు సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు .మండల అధ్యక్షుడిగా బోయిని ఆనంద్, మండల కార్యదర్శిగా గన్నేబోయిన విజయభాస్కర్, ఉపాధ్యక్షులుగా కందుల మల్లారెడ్డి, తాళ్లపల్లి జితేందర్ మండల కమిటి సభ్యులుగా కొమ్ము అంజమ్మ, కరకంటి మల్లయ్య, బోల్ల వెంకన్న, దేవరపల్లి బిక్షం రెడ్డి, దాడి మల్లారెడ్డి, సిల్వర్ రాజు, తాడూరి కిష్టయ్య, కాకులారపు కల్పన, గంగాదేవి అంజయ్య, బండ జగన్మోహన్ రెడ్డి లను ఎన్నుకున్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అడ్డగూడూరు, ఏప్రిల్ 06 ప్రభాత వార్త:

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..జనసంగ్ నుంచి 1980 ఏప్రిల్ 6న శ్యామ ప్రసాద్ ముఖర్జీ, దిందయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీ వంటి మహానీయుల ఆధ్వర్యంలో బీజేపీగా రూపుదిద్దుకుందని తెలిపారు. ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన పార్టీ, ప్రస్తుతం మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చి ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూరాకుల అరుణ, లింగాల శ్యాంసుందర్ రెడ్డి, కూరాకుల వెంకటేశ్వర్లు, సోమిరెడ్డి, దేశబోయిన నాగరాజు, నర్సి రెడ్డి, కొత్తోజు నవీన్ కుమార్, లింగాల నరసింహ గౌడ్, కూరాకుల యాదగిరి, కేశబోయిన యాకస్వామి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆత్మకూర్ ఎం సంత అంగడి ని కైవసం చేసుకున్న వ్యాపారులకు బుక్కులు అందజేసిన సర్పంచ్ ధనలక్ష్మి.

ఆత్మకూరు ఎం ఏప్రిల్ 6 ప్రభాత వార్త.

ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో ప్రతి సోమవారం జరిగే అంగడి సంత వేలం పాటలో వ్యాపారులు దక్కించుకున్న వారికి సర్పంచ్ బీసీ ధనలక్షి ్మ చందర్ గౌడ్ రహదారి బుక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగడి వ్యాపారులు సక్రమంగా క్రయవిక్రయాలు నిర్వహిస్తూ గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ ,వార్డు మెంబర్లు లోడి శ్రీను గడ్డం సతీష్, బిజెపి నాయకులు జిల్లా బొబ్బల ఇంద్రారెడ్డి, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ, బిజెపి నాయకులు నాగం శేఖర్ రెడ్డి, పొన్నగాని సూర్య ప్రకాష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టు నిర్మాణానికి సహకరించాలి



భువనగిరి రూరల్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త

భువనగిరి బారసోసియేషన్ అధ్యక్షులు నిసంగి విద్యాసాగర్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా నిర్మిస్తున్న జిల్లా కోర్టు నిర్మాణ పనులు వేగంగా జరగడానికి తమ వంతు సహకారం అందించాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్యవర్గ సభ్యులు ప్రధాన కార్యదర్శి మెడబోయిన యాదగిరి, జాయింట్ సెక్రెటరీ ఉడుతల సురేష్, కార్యవర్గ సభ్యులు గడ్డం శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు బొమ్మ వెంకటేష్ , గోద వెంకటేశ్వర్లు, పాశం శ్రీదర్, జంగిటి శివ కిరణ్ పాల్గున్నారు

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బీబీనగర్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

:మండల కేంద్రంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బిజెపి జండా ఆవిష్కరణ చేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నరోత్తంరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఇంజమూర్ ప్రభాకర్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి పసలాది రామచందర్, మాజీ మండల అధ్యక్షులు సురకంటి జంగారెడ్డి, గొల్లగూడెం ఉపసర్పంచ్ యాసా బాలకృష్ణ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు అప్పిరెడ్డి శ్రీధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, కాసుల శ్రీకాంత్ గౌడ్, మండల కార్యదర్శి గాడి రమేష్, యువ మోర్చా మండల అధ్యక్షులు కాసగుని వంశీ గౌడ్, మండల సీనియర్ నాయకులు ముష్కే సుధాకర్ రెడ్డి, భువనగిరి స్వామి గౌడ్, ధర్మారెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, భూత్ అధ్యక్షులు బర్మ గణేష్, కురిమిళ్ళ భాస్కర్, జల్లి అభిలాష్, ఎలుసాని శ్రీకాంత్ యాదవ్, సోషల్ మీడియా నక్కిర్తి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఆరోగ్య వారం ప్రారంభం.

యాదాద్రి భువనగిరి, బ్యూరో ప్రభాతవార్త

: జిల్లాలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారం కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజును ఆహార భద్రత దినంగా నిర్వహిస్తూ జిల్లా యంత్రాంగం విస్తృత చర్యలు చేపట్టింది. సోమవారంజిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో ఆహార భద్రత నియోజక అధికారి స్వాతి ఆధ్వర్యంలో బీసీ, ఎస్టీ సంక్షేమ వసతి గృహాల వంట సిబ్బంది, వార్డెన్లు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో ఆహార పదార్థాల నిల్వ, తయారీ, పంపిణీలో పాటించాల్సిన నియమాలు, పరిశుభ్రత ప్రమాణాలు, ఆహార విషబాధ నివారణ చర్యలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యమైనదిగా, సురక్షి తమైనదిగా ఉండాలని స్పష్టం చేశారు. వంటగదుల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటిస్తూ, ప్రతి దశలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్నపిల్లల ఆరోగ్యంపై నిరక్ష ్యం అస్సలు సహించబోమని హెచ్చరించారు. కార్యనిర్వాహక అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా వైద్యాధికారి మనోహర్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, జిల్లా సహకార అధికారి మాధవి తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆహార వ్యాపార కేంద్రాల్లో నిరంతర తనిఖీలు నిర్వహించి ఆహార భద్రత ప్రమాణాలను కచ్చితంగా అమలు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు

## రెండో విడత దళిత బంధు నిధుల కోసం లబ్ధిదారుల ఆవేదన

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

:జిల్లాలో రెండో విడత దళిత బంధు నిధుల విడుదలలో జరుగుతున్న జాప్యంపై లబ్ధిదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున సోమవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి మందిరంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. చాలా కాలంగా ఎదురు చూస్తున్నప్పటికీ ఇప్పటివరకు నిధులు అందకపోవడంతో తమ పరిస్థితి ఆందోళనకరంగా మారిందని తెలిపారు. లబ్ధిదారులు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళిత బంధు పథకం ద్వారా తమ జీవనోపాధి మెరుగుపరుచుకోవాలని ఆశలు పెట్టుకున్నామని చెప్పారు. మొదటి విడత నిధులతో కొందరు లబ్ధిదారులు స్వయం ఉపాధి కార్యక్రమాలు ప్రారంభించినప్పటికీ, రెండో విడత నిధులు అందకపోవడంతో అనేక ప్రణాళికలు మధ్యలోనే నిలిచిపోయాయని పేర్కొన్నారు. వ్యాపారాల విస్తరణ, యంత్రాలు కొనుగోలు, చిన్న పరిశ్రమలు ప్రారంభించేందుకు అవసరమైన నిధులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. కొంతమంది లబ్ధిదారులు అప్పులు చేసి పనులు ప్రారంభించగా, రెండో విడత నిధులు ఆలస్యం కావడంతో అప్పుల భారంతో నలుగుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై నమ్మకంతో ముందడుగు వేసిన తమను నిరాశపరచవద్దని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో పథకం అమలు వేగం తగ్గిపోవడంతో లబ్ధిదారుల్లో అసంతృప్తి పెరుగుతోందని, వెంటనే చర్యలు తీసుకుని పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి నిధులు విడుదల చేయాలని కోరారు. సంబంధిత అధికారులు ఫీల్డ్ స్థాయిలో సమీక్షలు నిర్వహించి, అర్హులైన వారికి త్వరితగతిన ఆమోదాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వినతిపత్రంపై స్పందించిన జిల్లా కలెక్టర్, సమస్యను తీవ్రంగా పరిగణించినట్లు తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, పెండింగ్‌లో ఉన్న రెండో విడత దళిత బంధు నిధుల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన లబ్ధిదారులకు వీలైనంత త్వరగా నిధులు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలని, ఎలాంటి ఆలస్యం లేకుండా పథకం అమలు జరిగేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లాలో అనేక మంది లబ్ధిదారులు రెండో విడత నిధుల కోసం ఎదురుచూస్తుండగా, ప్రభుత్వం తీసుకునే తదుపరి చర్యలపై ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో త్వరలోనే నిధుల విడుదలపై స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు తెలిపాయి

## గుండాలలో ఎలుగుబంటి సంచారం.

గుండాల ఏప్రిల్ 6 ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండ కొత్తపల్లి గ్రామంలో ఎలుగుబంటి సంచారం కలకలం రేపింది. అటవీ ప్రాంతం నుంచి గ్రామ పరిసరాల్లోకి వచ్చిన ఎలుగుబంటి పలుమార్లు కనిపించడంతో గ్రామస్థులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. గ్రామానికి సమీపంలోని పంట పొలాలు, చెరువుల దగ్గర ఎలుగుబంటి సంచరిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గ్రామానికి దగ్గరగా తిరుగుతుండటంతో ప్రజలు బయటకు రావడానికి కూడా భయపడుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఉన్న కుటుంబాలు మరింత ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఘటనతో రైతులు పొలాలకు వెళ్లేందుకు వెనుకడుగు వేస్తుండగా, కూలీలు కూడా పనులకు వెళ్లడం తగ్గించారు. ఎప్పుడెప్పుడు ఎలుగుబంటి ఎదురవుతుందోనన్న భయంతో గ్రామంలో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. ఎలుగుబంటి సంచారాన్ని పర్యవేక్షి ంచేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి, గ్రామ పరిసర ప్రాంతాల్లో గస్తీ పెంచారు. అవసరమైతే ఎలుగుబంటిని పట్టుకునేందుకు బోనులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లకూడదని అధికారులు సూచించారు. ఎలుగుబంటి కనిపించిన వెంటనే సమాచారం అందించాలని కోరారు. గ్రామంలో కొనసాగుతున్న ఈ ఎలుగుబంటి సంచారం స్థానికుల్లో భయానక వాతావరణాన్ని సృష్టించగా, అధికారులు పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి చర్యలు వేగవంతం చేశారు.

### ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన బైక్, ఇద్దరికి తీవ్ర గాయాలు

అడ్డగూడూరు, ఏప్రిల్ 06, ప్రభాత వార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని కాంచనపల్లి పరిధిలో నూనె మిల్లు సమీపంలో సోమవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలానికి చెందిన వేల్పుల నరసయ్య, జెట్ట తండాకు చెందిన సరిత మోత్కూరు మండలంలో జరిగిన ఒక ఫంక్షన్‌లో వంట పనులు ముగించుకుని తిరిగి వస్తుండగా, కాంచనపల్లి వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ద్విచక్ర వాహనంతో ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో నరసయ్య, సరితలకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని వెంటనే సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు.

## నిజాయితీ చాటుకున్న దేవరకొండ " ఆర్టీసీ " ఉద్యోగులు

దేవరకొండ, ఏప్రిల్ 06,ప్రభాత వార్త :



దేవరకొండ ఆర్టీసీ డిపో ఉద్యోగులు తమ విధుల పట్ల నిజాయితీ చాటుకున్నారు. దేవరకొండ నుంచి బయలుదేరిన నడిగడ్డ మ్యారేజ్ స్పెషల్ బస్సులో ఓ ప్రయాణికుడు రూ.50,000 విలువైన లాప్ టాప్ తో కూడిన బ్యాగును బస్సులో మర్చిపోయి నడిగడ్డ లో దిగిపోయినాడు .డ్రైవర్ బి.యాదయ్య ఎంప్లాయ్ ఐడి ఇ.176102 గమనించి,భద్రపరిచి డిపో అధికారులకు తెలియజేశారు. డిపో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు విచారణ జరిపి దేవరకొండ డిపో లో బాధిత ప్రయాణికునికి లాప్ టాప్ తో కూడిన బ్యాగును అందజేశారు. విధుల పట్ల నిజాయితీ చాటినందుకు యాదయ్య కు అభినందనలు తెలిపారు.

## గాలివాన బీభత్సం..

రైతులకు అపార నష్టం

నేలకొరిగిన మొక్కజొన్న,వరి పంటలు నేలకొరగడంతో

దిగులు చెందుతున్న రైతులు



**పెద్ద అడిశర్లపల్లి, 06 మార్చి ప్రభాతవార్త:** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు అకాల వర్షానికి ఆదివారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించడంతో పంటలు పెద్ద మొత్తంలో నేలకొరిగాయి. గుడిపల్లి మండలంలోని సింగరాజు పల్లి గ్రామాలోని ఓర్సు నాగయ్య రెండు ఎకరాల మొక్కజొన్న పంట నేలకొరగడంతో ఈదురుగాలు ఉధృతంగా వీచించడంతో మొక్కజొన్న పంటతో పాటు పలు చోట వరి పంటలు సైతం నేలకొరిగాయి.వరి పంట సైతం నేలకొరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వడగళ్ల వానతో పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. పంటలు ఆరుగాలం శ్రమించి చేతికి వచ్చే సమయంలో రైతన్నలకు కంటతడి పెట్టించింది. చేతికి నాలుగు రూపాయలు అందే సమయంలో గాలివాన బీభత్సం సృష్టించడంతో పెద్ద మొత్తంలో నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించేందుకు కృషి చేయాలని రైతులు వాపోతున్నారు.

## వేసవి వేడిలో సేవా భావం

– నార్కట్‌పల్లిలో చిన్నారుల మజ్జిగ పంపిణీ కార్యక్రమం



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 06** నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన శ్యామ్ ఆర్ట్స్ నిర్వాహకులు శ్యామ్ కుమారులు పట్టణంలోని కామినేని హాస్పిటల్ వద్ద రోగులు, శ్రామికులు, పాదచారులకు వేసవి ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ వేసవిలో ప్రతి ఆదివారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని తమ తండ్రి సహకారంతో నిర్వహించాలని నిర్ణయించుకున్నట్లు చిన్నారులు తెలిపారు. చిన్నారుల సేవా భావాన్ని పలువురు ప్రశంసించారు.

# అంత్యోదయ సిద్ధాంతంతో ముందుకెళ్తాం

బీజేపీ జిల్లా అధ్యక్షులు డా"నాగం వర్షిత్ రెడ్డి



**నల్గొండ టౌన్ ఏప్రిల్ 06, ప్రభాత వార్త:** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సోమవారం నల్లగొండ జిల్లా కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు డా"నాగం వర్షిత్ రెడ్డి పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించడం జరిగింది.భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా బీజేపీ పార్టీ జెండా ఆవిష్కరణలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. నల్గొండ జిల్లాలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ స్థాపక నేతలు మరియు ప్రముఖ నాయకుల చిత్రాపటలకు పుష్పాంజలి ఘటించారు.డా"శ్యామ్ ప్రసాద్ ఆశయాలతో అంత్యోదయ సిద్ధాంతంతో ముందుకు వెళ్తున్న పార్టీ, జనసంఘ్ నుండి అభివృద్ధి చెందిందని మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజపేయ్, లాల్ కృష్ణ ఆధ్వని పార్టీ నిర్మాణం కోసం తమ జీవితం మొత్తం కష్టపడ్డారని అని అన్నారు శ్యామా ప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై నిర్మితమై... దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతావాదానికి కట్టుబడి... పంక్తిలో చివరి వ్యక్తికి తొలి ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ స్ఫూర్తితో... "సబ్ కా సాద్,సబ్ కా వికాస్"..,"సబ్ కా విశ్వాస్,సబ్ కా ప్రయాస్..." నినాదమే విధానంగా ..అటల్ జీ, అద్వానీ అగ్రనేతల మార్గదర్శనంతో నరేంద్ర మోదీ నేతృత్వంలో భరతమాత కీర్తి శిఖరాలను విశ్వవ్యాప్తంగా వ్యాప్తి చేసే యజ్ఞంలో భాగమైన బిజెపి కార్యకర్తలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.బీజేపీ సిద్ధాంతాలు జాతీయత, సుశాసనం, అభివృద్ధి ఇవి కేవలం మాటలు మాత్రమే కాదు, మనం నిత్యం పాటించే విలువలు. ఈ విలువలతోనే మన పార్టీ ప్రజల విశ్వాసాన్ని సంపాదించింది. నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో, భారతదేశం ప్రపంచ వేదికపై మరింత గౌరవాన్ని పొందుతోంది. డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా వంటి పథకాల ద్వారా దేశాన్ని అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకెళ్తున్నారు.ఈ ఆవిర్భావ దినోత్సవం మనకు ఒక గుర్తింపు మన బాధ్యతలను మరింత నిబద్ధతతో నిర్వర్తించాలని,దేశ సేవే మన ధ్యేయం, ప్రజల సంక్షేమమే మన లక్ష్యమని తెలిపారు .మనమందరం కలిసి బీజేపీ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, భారతదేశాన్ని మరింత శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దుదామని అన్నారు..బీజేపీ ఆవిర్భావ దినోత్సవం పార్టీ చరిత్రను గుర్తుచేసే రోజు మాత్రమే కాదు, దేశ అభివృద్ధికి తమ కట్టుబాటును పునరుద్ఘాటించే సందర్భం కూడా. నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో, బీజేపీ పార్టీ భారత రాజకీయాల తో పాటు ప్రపంచం లోనే ముఖ్యమైన స్థానం సంపాదించిందని అన్నారు.భారతీయ జనతా పార్టీ మాత్రమే దేశ ప్రజలకు.. సురక్షితమైన సూపరిపాలన అందించగలదని... నేడు ప్రపంచ దేశాలన్నీ యుద్ధాలు, ఆర్థిక సంక్షోభాలతో సతమతమవుతుంటే.. మన దేశం మాత్రం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమర్ధవంతమైన పరిపాలనలో శాంతియుతంగా, అన్ని రంగాల్లో అగ్రగామిగా దూసుకువెళుతోంది" అని కొనియాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, దేశ ప్రయోజనాలే పరమావధిగా పనిచేస్తున్న ఏకైక పార్టీ బిజెపి అని, కార్యకర్తలంతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఉపాధిహామీని నిర్వీర్యం చేసే మోడీ కుట్రను తిప్పి కొట్టాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య



**కట్టంగూర్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త,** రెండు నెలల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి చట్టం యధావిధిగా అమలు చేయాలనీ పట్టణ ప్రాంతాల్లో ఉపాధిహామీ పనులు కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ బిజెపి కూటమి ప్రభుత్వం పేదల కష్టజీవుల వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందన్నారు. 2005లో వ్యవసాయ కూలీలు పోరాడి సాధించుకున్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి చట్టం రద్దుచేసి నేడు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం వి బి జి రామ్ జి అనే కొత్తబిల్లు తీసుకొచ్చి ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం చేస్తున్నదని తెలిపారు. మహాత్మాగాంధీ పేరు తొలగించడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా 40 నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెట్టడం వల్ల భవిష్యత్తులో ఈ ఉపాధి పని కనుమరుగయ్యే విధానం కనబడుతుందని, ఇది పెద్ద కుట్ర దీనికి వ్యతిరేకంగా వ్యవసాయ కూలీలు అన్నివర్గాల ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని నిరసిస్తూ పోరాటాలకు రావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాలు మొత్తం పట్టణాలలో కలిపి పట్టణాల అనే పేరుతో ఉపాధిహామీ పని రద్దు చేయడం కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ చర్యని వెంటనే ఈ విధానం రద్దుచేసి కార్పొరేషన్ పట్టణాలలో మున్సిపాలిటీ పట్టణాలలో ఉపాధిహామీ పనులు కొనసాగించాలని, కేంద్రంలో పరిపాలన కొనసాగిస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ అవలంబిస్తున్న తప్పుడు విధానాల ఫలితంగా దేశం తీవ్ర ఆర్థిక సంక్షోవాలోకి వెళుతున్నదని ప్రైవేటీకరణతో ఆదాయం వచ్చే ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కారు చౌకగా కార్పోరేట్ శక్తులకు ఆదాని అంబానీలకు అమ్మే వేస్తున్నాడని దీని ఫలితంగా మరింత నిరుద్యోగం పెరిగిపోతుందని పారిశ్రామిక రంగం కుంటు పడుతుందన్నారు. మరోవైపు గ్రామీణ ప్రాంతంలో కీలకంగా ఉన్న వ్యవసాయ రంగం బిజెపి ప్రభుత్వం కారణంగా దెబ్బతింటుందని కార్పొరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టే విధంగా చట్టాలను చేస్తున్నారని వ్యవసాయ రంగానికి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ వస్తున్నారనీ విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం పిట్టంపల్లి గ్రామ అధ్యక్షులు కారంగి రమణ, ఉపాధ్యక్షులు మంగా మహేశ్వరి, కార్యదర్శి చిరా నవనీత, సహాయ కార్యదర్శి కంభంపాటి రాములు, కోశాధికారి భద్రం లక్ష్మి, గ్రామ నాయకులు తోటకూరి యాదమ్మ, ధర్నా పోయిన సైదమ్మ, సురిగి రేణుక కంభంపాటి సరోజన, కంకల లక్ష్మమ్మ, చిన్నం పద్మ, గోలి నాగమ్మ, కడగంచి ఈశ్వరమ్మ, దెండె మంగమ్మ, చౌగోని నరసింహ పాల్గొన్నారు

## విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

విద్యుత్ సమస్యలపై నియోజకవర్గ సమీక్ష సమావేశం

అధికారులకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్, ఏప్రిల్ 06, ప్రభాతవార్త :** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని పన్నాలగూడెంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని చిట్యాల, నార్కెట్‌పల్లి, కట్టంగూర్, నకిరేకల్, కేతేపల్లి మండలా లకు సంబంధించిన విద్యుత్ సమస్యలపై ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా విద్యుత్ సరఫరా పరిస్థితులు, పెండింగ్ సమస్యలు, వినియోగదారుల ఫిర్యాదులపై సమగ్రంగా చర్చించి పలు సూచనలు చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా సక్రమంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న సమస్య లను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, మార్కెట్ చైర్మన్ గుత్తా మంజులమాధవ్ రెడ్డి, విద్యుత్ శాఖ డీఈ, ఏడీఈ, ఏఈఈలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతమైన ఆహారంతోనే మెరుగైన జీవనం సాధ్యం

## ప్రతి ఒక్కరూ తీసుకునే ఆహారంపై శ్రద్ధ వహించాలి.

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నాణ్యమైన ఆహారం తీసుకోవడం ద్వారానే మెరుగైన జీవనం సాధ్యపడుతుందని ప్రతి ఒక్కరూ ఆహారంపై శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద "స్కి్ట్ట్ల్ జ్బా"ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జెండా ఊపి ప్రారంభించారు. ఈ ఈట్ రైట్ వాక్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద నుంచి డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలను చేపడుతుందని ఇందులో భాగంగా ఏప్రిల్ 6వ తేదీ నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద నుంచి డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు »»Eat Right Walk#'ను అవగాహన ర్యాలీని నిర్వహించామని తెలిపారు. మనం తీసుకునే ఆహారం మన ఆరోగ్యంపై దాదాపు 90 శాతం ప్రభావం చూపుతుందని, మంచి ఆహారం తీసుకోవడం ద్వారా ఉత్తమ ఆరోగ్యం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతిరోజు ప్రజలు రోజువారి కార్యక్రమాల హడావిడిలో పని భారంతో కూడిన జీవనశైలిలో సతమతమవుతూ ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వకుండా అందుబాటులో బయట లభించే అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వల్ల చిన్న వయస్సులోనే క్యాన్సర్, గుండెపోటు వంటి ప్రమాదకర వ్యాధులు పెరుగుతున్నాయని, అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు. పొంచి ఉన్న అనారోగ్య




ఉపద్రవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ఆహారానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఆహారమే మహాభాగ్యం అనే అంశాన్ని గుర్తు చేసుకుంటూ జంక్ ఫుడ్ స్వస్తి పలుకుతూ తాజా కూరగాయలు, వేడి భోజనం, ఇంట్లో వంటకాలకు ప్రాధాన్యత ఇస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలు రోజువారీ జీవితంలో పండ్లు, కూరగాయలు అధికంగా తీసుకుంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని కోరారు. తిను బండారాలు, భోజనశాలలు, అల్పాహార కేంద్రాల నిర్వాహకులు తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, భోజన తయారీ ఉపయోగించే ముడి సరుకుల నాణ్యత ప్రమాణాలను జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జీ, డి ఎం హెచ్ ఓ గోపాలరావు, డి సి హెచ్ జగదీశ్వర్, డిఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ వెంకయ్య, సి.హెచ్.సి వైద్యాధికారి సురేష్, మున్సిపాలిటీ కమిషనర్ రమేష్, మహిళా సంఘాల సభ్యులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల తాహాసిల్దారుగా విజయ్ కుమార్.

చిట్యాల, ఏప్రిల్ 06, ప్రభాతవార్త



చిట్యాల తహసీల్దార్‌గా ఎం. విజయకుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయం నుంచి పదోన్నతిపై ఇక్కడికి వచ్చిన ఆయనకు కార్యాలయ సిబ్బంది ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ విజయ, ఆర్ఐ లు అమర్‌నాథ్ రెడ్డి, జాని షరీఫ్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తాహాసిల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందించ్నేదుకు కృషి చేస్తానన్నారు.

# ప్రజలు ఆహార భద్రతలో రాజీ పడొద్దు

### జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి.




**ములుగు జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజలందరూ ఆహార భద్రత నాణ్యత విషయంలో రాజీ పడవద్దని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఆరోగ్య వారోత్సవాలలో ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే పై జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ కూడా ఆహార భద్రత విషయంలో రాజీ పడకూడదని నాణ్యమైన ఆహారం ద్వారానే మెరుగైన ఆరోగ్యం సాధ్యపడుతుందని పేర్కొన్నారు. ఆహార ముడి పదార్థాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా గడువు తేదీ ప్యాకింగ్ తయారీ తేదీ క్షుణ్ణంగా పరిశీలించాలని గడువు తీరిన వస్తువులను ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదని సూచించారు. పాఠశాలలో, వసతి గృహాలలో విద్యార్థులకు అందించే భోజనం పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తాజా కూరగాయలను మాత్రమే ఉపయోగించాలని వంట చేసే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హోటల్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ స్వీట్ హౌస్ నిర్వాహకులు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వాటిపై ఫుడ్ సేఫ్టీ అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ వేణుగోపాలరావు, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్, డి ఈ ఓ సిద్ధార్థ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ జోనల్ ఆఫీసర్, ట్రైబల్ వెల్ఫేర్ డిడి జనార్ధన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చిట్యాల, ఏప్రిల్ 06, ప్రభాతవార్త



బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్యాలలో పార్టీ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి సుంచు శ్రీను, సీనియర్ నాయకులు చికిలంమెట్ల అశోక్, మాస శ్రీనివాస్, కూరెళ్ల శ్రీను, పల్లె వెంకన్న గౌడ్, కన్నెబోయిన మహాలింగం, కంబాలపల్లి సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# గాయాలపై రాజకీయం వద్దు

### బీఆర్ఎస్ నేతలకు గుమ్మడి సోమయ్య హెచ్చరిక

**మంగపేట, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త):** మేడారం పూజారి సిద్ధబోయిన రమేష్ కుమారుడి ప్రమాదంపై రాజకీయాలు చేయకుండా, బాధిత కుటుంబానికి సహాయం చేయాలని బీఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ నాయకుడు గుమ్మడి సోమయ్య సూచించారు. పరామర్శ పేరుతో విమర్శలు చేయడం సరికాదని, నిజంగా బాధ ఉంటే ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు రాజకీయ లబ్ధి కోసం వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, మంత్రి సీతక్కపై విమర్శలు చేయడం అవసరం లేదన్నారు. బాధిత కుటుంబం కూడా రాజకీయాలు చేయవద్దని కోరుతున్నా పట్టించుకోకపోవడం దురదృష్ట కరమన్నారు. ప్రమాదంలో కాలు కోల్పోయిన బాలుడిపై సానుభూతి చూపకుండా విమర్శలు చేయడం తగదని, బీఆర్ఎస్ నేతలు తమ వద్ద ఉన్న వనరులతో కుటుంబాన్ని ఆదుకోవాలని సూచించారు. గతంలో జరిగిన ప్రమాదాలపై స్పందించని వారు ఇప్పుడు రాజకీయాలు చేయడం సరైంది కాదన్నారు. ఏటూరునాగారం మండల అధ్యక్షుడు ఇరుసవడ్ల వెంకన్నపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, ఆయన ప్రజల కోసం పనిచేసే నాయకుడని తెలిపారు. పార్టీ మార్పులతో రాజకీయ లాభం కోసం ప్రయత్నించిన వారు విలువల గురించి మాట్లాడడం తగదన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని, ప్రభుత్వంపై విమర్శలు చేయాలంటే ఆధారాలతో చేయాలని సూచించారు. ఇకపై వెంకన్నపై విమర్శలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు తగిన విధంగా స్పందిస్తారని హెచ్చరించారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ (బిజెపి) 47వ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని పట్టణ బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గగౌడ్ బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి 1980 ఏప్రిల్ 6న నాయకులు అటల్ బీహార్ వాజ్ పాయి అధ్యక్ష తన ఏకాత్మ మానవతావాదం సిద్ధాంతంగా, అంత్యోదయ స్ఫూర్తిగా, దేశమే ప్రథమము అనే లక్ష్యం తోటి ఈ పార్టీ స్థాపించబడిందని పార్టీ ఆశయ సాధనకు అందరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతల పూడి ఉమామహేశ్వర రావు, బెల్లం కొండ నరేష్, సోమగాని ప్రదీప్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, పిల్లి నగేష్, కంటు నాగరాజు, చుక్క హరీష్, బల్వంత్ సింగ్, పందిళ్ళపల్లి మురళి బిజెపి కార్య కర్తలు పాల్గొన్నారు.

# కార్మికోద్యమ నేత బీటీ రణదీవే స్ఫూర్తితో లేబర్ కోడ్ లను తిప్పికొట్టాలి

గోవిందరావు పేట: ప్రభాత వార్త

కార్మికోద్యమ నాయకులు కామ్రేడ్ బీటీ రణదీవే స్ఫూర్తి తో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు కోసం కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాల పై పోరాటాలు ఉధృతం చేయాలని సి ఐ టి యు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. స్థానిక కార్యాలయం లో సీ ఐ టి యు వ్యవస్థాపక అధ్యక్షుడు కామ్రేడ్ బి టి రణదివే 32 వ వర్ధంతి సందర్భంగా వారి ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ భారత కార్మిక ఉద్యమ అగ్రజులు కామ్రేడ్ బి.టి రణదివె (బాలచంద్ర త్రయంబక రణదివె) 1904 డిసెంబర్ 19న మహారాష్ట్ర లోని బొంబాయి లో జన్మించిన బి.టి రణదివె బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో వీరోచితంగా పాల్గొన్నారు. బ్రిటిష్ కాలంలోనే బొంబాయిలో కార్మిక సంఘాలు స్థాపించి అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని తెలియజేశారు. కార్మికుల ప్రయోజనాలే తప్ప సొంత జీవితం పట్ల ఆసక్తి లేని నిస్వార్థ నేత బి.టి.ఆర్. తన తండ్రి అంత్యక్రియలకు కూడా వెళ్లకుండా కార్మిక పోరాటంలో ఉన్న తీరు కార్మికవర్గానికి ఆయన ఇచ్చిన ప్రాధాన్యతకు నిదర్శనమని కార్మిక వర్గానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. నేడు బిటిఆర్ మన మధ్య లేకపోయినా ఆయన వదిలి వెళ్ళిన ఆశయాలు ఇంకా అలానే ఉన్నాయి. ఆనాడు ఎన్నో త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలు, హక్కులు నేటి పాలకుల విధానాల వల్ల కాలరాయబడుతున్నాయి. ప్రజలపై మరిన్ని భారాలు పెరుగుతున్నాయి. ఒకపక్క కార్పొరేట్ల ఆస్తులు ఇబ్బడి ముబ్బడిగా పోగుబడుతుంటే, మరోపక్క ఆకలి, పేదరికం, ఆకలి చావులు, రైతాంగ ఆత్మహత్యలు, నిరుద్యోగం రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విశాల ఐక్య కార్మికోద్యమాన్ని నిర్మించడమే బిటిఆర్‌కి మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే రఘుపతి, తుమ్మల వెంకటరెడ్డి, సోమ మల్లారెడ్డి, ఎండి దావూద్, చిట్టిబాబు, జి ఐలయ్య, దామోదర్, ప్రభాకర్, రమ్య, రాజేశ్వరి, గణేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.